జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

సంపుటి 15 సంచిక 318 విశాఖపట్నం ఆదివారం 16 జులై 2023 8 పేజీలు వెల : 5.00



కావలెను

రాష్ట్ర వ్యాప్తంగా నూతన శకాన్ని లిఖించబోతున్న

పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి

ఆంధ్రప్రదేశ్ 175 నియోజకవర్గాల నుంచి 175 మంది వాలంటీర్స్ ని నియమిస్తుంది.

ప్రతి వాలంటీర్ కు

నెలకు Rs.25,000/-

Salary ఇవ్వబడును.

విద్యా, వయసుతో సంబంధం లేకుండా ఎవరైనా వాలంటీర్ గా చేరవచ్చు.

ఆసక్తి గలవారు మీ బయోడేటాను ఆధార్ కార్డు తో సహా

మీ ప్రాంతంలో ఉన్న పార్స్ లీడర్స్ ని సంప్రదించవచ్చు.

లేదా ఈ క్రింది నెంబర్

7660027683 కి వాట్సాప్ చేయగలరు.


## రంగంలోకి సోనియా గాంధీ!

## బెంగళూరులో భేటీ కానున్న ప్రతిపక్షాలు..

న్యూఢిల్లీ, :ప్రజాపాలన ప్రతినిధి: ప్రతిపక్షాల ఐక్యతను, బలాన్ని చాటేందుకు సిద్ధమ య్యాయి. ఈసారి కాంగ్రెస్ ఏర్పాటు చేసిన ప్రతిపక్ష పార్టీల సమావేశానికి 24 పార్టీలు హాజరుకానున్నాయి. గత నెలలో బిహార్ ముఖ్యమంత్రి, జనతాదళ్ (యునైటెడ్) అధినేత నితీశ్ కుమార్ ఏర్పాటు చేసిన సమావేశానికి కాంగ్రెస్ సహా 15 పార్టీలు హాజరైన విషయం తెలిసిందే. జులై 17 (సోమవారం) నుంచి బెంగళూరులో రెండ్రోజుల పాటు జరగనున్న ప్రతిపక్ష పార్టీల సమావేశం ద్వారా అధికార కూటమికి సవాల్ విసరాలని నేతలు భావిస్తున్నారు. ప్రతిపక్షాల పాట్నా సమావేశం అనంతరం నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (ఎన్సీపీ)లో చీలిక తీసుకొచ్చి, మహారాష్ట్ర ప్రభుత్వంలో చేర్చుకుని షాకిచ్చిన అధికార పక్షానికి తమ బలం ఏమాత్రం తగ్గలేదు, మరింత పెరిగింది అని చాటేలా ఈ సమావేశం నిర్వహించేందుకు కాంగ్రెస్ కసరత్తు చేస్తోంది. అందుకే వేదికగా భారతీయ జనతా పార్టీ(బీజేపీ)ని మట్టికరిపించి ఘన విజయంతో అధికారం చేపట్టిన కర్ణాటక రాష్ట్ర రాజధాని బెంగళూరును ఎంపిక చేసింది. కాషాయదళాన్ని, దాని మిత్రపక్షాలను వ్యతిరేకించే అన్ని రాజకీయ పార్టీలను ఈ వేదికపైకి తీసుకురావాలని చూస్తోంది. ఢిల్లీ ప్రభుత్వంపై పెత్తనాన్ని లెఫ్టినెంట్ గవర్నర్‌కు కట్టబెడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఆర్డినెన్స్‌ను పార్లమెంటులో వ్యతిరేకిస్తామంటూ హామీ ఇస్తేనే బెంగళూరు సమావేశానికి హాజరవుతామంటూ ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) అధినేత అరవింద్ కేజ్రీవాల్ పెట్టిన షరతులకు సైతం కాంగ్రెస్ పరోక్షంగా అంగీకారం తెలుపుతోంది. శనివారం ఢిల్లీలో జరిగిన కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ వ్యూహాత్మక కమిటీ సమావేశం అనంతరం ఏఐసీసీ మీడియా ఇంచార్జ్ జైరాం రమేశ్ మాట్లాడుతూ దేశంలో సమాఖ్య వ్యవస్థపై దాడి జరుగుతోందని, రాజ్యాంగ సంస్థలను నిర్వీర్యం చేస్తున్నారని, గవర్నర్ల ద్వారా కేంద్ర ప్రభుత్వం ఈ పనులు చేస్తోందని విమర్శించారు. ఈ చర్యలకు తాము వ్యతిరేకమని, రానున్న పార్లమెంట్ సమావేశాల్లో దీనిపై చర్చకు డిమాండ్ చేస్తామని అన్నారు. నేరుగా కేజ్రీవాల్ డిమాండ్‌కు తలొగ్గినట్టు కాకుండా కాంగ్రెస్ వ్యూహాత్మకంగా వ్యవ హరించింది. (మిగతా 2లో..)



## నిరుపేదలకు భూపంపిణీ

### జగన్ సర్కార్ అనూహ్య నిర్ణయం.. దశాబ్ధాల నుంచి వారికి దక్కని హక్కుని అందజేస్తూ..



అమరావతి : ప్రజాపాలన ప్రతినిధి:జగన్ ప్రభుత్వం ఎవ్వరూ ఊహించని డెసిషన్ తీసుకుంది. తొమ్మిది నెలల్లో ఎన్నికలకు వెలుతున్న తరుణంలో తన బలాన్ని మరింత పుంజుకునేందుకు ఒక్కో అస్త్రాన్ని ప్రయోగిస్తున్నారు. ఇప్పుడు రాజకీయంగా తిరుగులేని మైలేజీ ఇచ్చే మరో సంచలన నిర్ణయం జగన్ తీసుకున్నారు. దశాబ్ధాల నుంచి దళితులకు దక్కని హక్కుని ఇప్పుడు సీఎం జగన్ కలిగిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం భూమి లేని నిరుపేదలకు భూ పంపిణీ చేయాలని నిర్ణయించింది. రాష్ట్రంలోని నిరుపేదలకు భూపంపిణీకి అవసరమైన కీలక నిర్ణయాలను కేబినెట్‌లో తీసుకుంది.వైయస్సార్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు జరగడమే తప్పా అప్పటి నుండి ఇప్పటి వరకు భూ పంపిణీ ఎవ్వరూ చేయలేదు. ఇప్పుడు సీఎం జగన్ మళ్లీ ఆ భూ పంపిణీ చేయనున్నారు. అనేక దశాబ్ధాలు ఆ భూములను సాగుచేస్తున్నా, ఆ భూములను నమ్ముకుని బ్రతుకుతున్నా, ఆ భూములపై మాకు హక్కు కల్పించాలని రాష్ట్రవ్యాప్తంగా 54,129.45 ఎకరాలను పేద రైతులకు అసైన్ చేయాలని నిర్ణయించింది. రాష్ట్ర వ్యాప్తంగా మొత్తంగా 46,935 మంది లబ్ధిదారులకు భూములు ఇవ్వనుంది.

**లంక భూములపై హక్కులు**

కృష్ణా గోదావరి నదీ పరివాహక దళిత, పేద రైతులకు సీఎం జగన్ గుడ్ న్యూస్ చెప్పారు. లంకల్లో ఎన్నో దశాబ్ధాలుగా ఆ భూములను నమ్ముకుని, సాగుచేసుకుని బ్రతికే రైతులకు ఎట్టకేలకు ఆ భూములపై హక్కు దక్కనుంది. (మిగతా 6లో..)

## ఢిల్లీని వీడని వరద..



ఢిల్లీ :ప్రజాపాలన ప్రతినిధి: దేశ రాజధాని ఢిల్లీని వరద వీడటం లేదు. ఢిల్లీలోని పాత రైల్వే బ్రిడ్జి వద్ద యమునా నది ప్రవాహం స్వల్పంగా తగ్గినప్పటికీ.. నది ప్రమాదకర స్థాయిలోనే ప్రవహిస్తుంది. శనివారం ఉదయం 8 గంటలకు యమునా నది నీటిమట్టం 207.58 మీటర్లుగా నమోదైంది. యమునా నీటి మట్టం తగ్గడంతో.. గురువారం మూసివేసిన ఓఖ్లా నీటి శుద్ధి కర్మాగారాన్ని తెరిచారు. ఓఖ్లా వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్‌ను పున్ణప్రారంభించిన అనంతరం ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ మాట్లాడుతూ.. శనివారం ఉదయం నాటికి యమునా నది నీటిమట్టాలు 207.7 మీటర్లకు తగ్గితే.. వజీరాబాద్, చంద్రవాల్‌లోని మరో రెండు నీటి శుద్ధి ప్లాంట్లను కూడా పున్ణప్రారంభిస్తామని చెప్పారు. అయితే యమునా నదిలో నీటిమట్టం స్వల్పంగా తగ్గడం ఊరట కలిగించే అంశమే అయినప్పటికీ.. వాతావరణ శాఖ వర్ష సూచన ఉన్నట్టుగా ప్రకటించడంతో జనాలు ఆందోళన చెందుతున్నారు. భారత వాతావరణ శాఖ (ఐఎండీ) శనివారం ఎల్లో అలర్ట్ జారీ చేసింది. ఢిల్లీలో వర్షాలు కురవకపోతే రెండు రోజుల్లో సాధారణ పరిస్థితి నెలకొంటుందని.. అయితే వర్షాలు కురిస్తే మరికొంత సమయం పట్టవచ్చని ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ అన్నారు.

**ఢిల్లీ వరదలకు బిజెపి ప్రభుత్వమే కారణం : సంజయ్ సింగ్**

యమునా నది నీటిమట్టం పెరగడంతో.. శనివారం ఉదయం హర్యానాలోని హత్నికుండ్ బ్యారేజ్ నుంచి ఆ రాష్ట్ర ప్రభుత్వం నీటిని ఢిల్లీ వైపుకి విడుదల చేసింది. దీంతో ఈరోజు ఢిల్లీలో వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణశాఖ అంచనా వేసింది.

## ఏపీ బీజేపీ అధ్యక్షురాలు పురందేశ్వరి అధ్యక్షతన రాష్ట్ర స్థాయి పదాధికారుల సమావేశం



విజయవాడ: ప్రజాపాలన ప్రతినిధి:నేడు ఏపీ బీజేపీ అధ్యక్షురాలు పురందేశ్వరి అధ్యక్షతన రాష్ట్ర స్థాయి పదాధికారుల సమావేశం జరగనుంది. ఈ సమావేశానికి పదాధికారులతో పాటు రాష్ట్రస్థాయి, జిల్లాస్థాయి నేతలు హాజరు కానున్నారు. ప్రస్తుతం నెలకొన్న తాజా రాజకీయాలు బీజేపీ భవిష్యత్తు ప్రణాళికపై సమావేశంలో ప్రధానంగా చర్చించనున్నారు. బీజేపీ అంతర్గత వ్యవహారాలతో పాటు నూతన కమిటీ ఏర్పాటుపై సమీక్ష చేయనున్నారు. ఎన్నికల ఏడాది కావడంతో కమిటీలను వాటి నియామకాలపై ప్రత్యేక దృష్టి పెట్టారు. అధికార పార్టీని టార్గెట్‌గానే వెళ్లాలని ఇప్పటికే నిర్ణయించుకున్న బీజేపీ అదిష్టానం.. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకూ బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో జరగనున్న ఈ సమావేశం కోసం ఏర్పాట్లు చేస్తున్నారు.

## ఎస్పీ కీలక నేత అజాంఖాన్‌కు రెండేళ్ల జైలు శిక్ష..!

ఢిల్లీ: ప్రజాపాలన ప్రతినిధి:ద్వేషపూరిత ప్రసంగం కేసులో ఎస్పీ నేత అజాంఖాన్‌ను కోర్టు దోషిగా తేల్చింది. కోర్టు అజాంఖాన్‌కు రెండేళ్ల జైలుశిక్ష, రూ.2500 జరిమానా విధించింది. శిక్షపై అజాంఖాన్ తరపు న్యాయవాది, ప్రాసిక్యూషన్ తరపు వాదనలు వినిపించారు. ఏప్రిల్ 18, 2019న ధమర గ్రామంలో జరిగిన బహిరంగ సభలో ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్‌పై అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారు. ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఆ తర్వాత ఏడీఓ కో ఆపరేటివ్ అనిల్ చౌహాన్ షాజాద్‌నగర్‌లో అజాంఖాన్‌పై కేసు పెట్టారు. చర్చల తర్వాత, పోలీసులు కోర్టులో ఛార్జిషీట్ దాఖలు చేశారు. విచారణ అనంతరం శనివారం ద్వేషపూరిత ప్రసంగం కేసులో అజాంఖాన్‌ను కోర్టు దోషిగా గుర్తించింది. అజాంఖాన్ ప్రస్తుతం జ్యుడీషియల్ కస్టడీలో ఉన్నారు. ఈ కేసులో ఇరువర్గాల వాదనలు విన్న కోర్టు.. తీర్పును వెలువరించింది. అయితే, పై కోర్టులో పిటిషన్‌కు సంబంధించి బెయిల్ మంజూరైంది.

## గోదారమ్మకు వరద ..

### గూడు కోసం మన్యం ప్రజలు చింత



చింతూరు(అల్లూరి జిల్లా), :ప్రజాపాలన ప్రతినిధి: చింతూరు మన్యంలో వర్షకాలం వచ్చిందంటే వరద భయం మొదలవుతోంది. మన్యంలో మూడురోజులగా వర్షాలు కురుస్తుండ టంతో వారు అప్రమత్తమవుతున్నారు. సురక్షిత ప్రాంతాలపై వరద బాధితులు చూపు పడింది. భద్రాచలంవద్ద గోదావరి నిన్నమొన్నటివరకు ఎడారిలా ఉంది. కానీ శుక్రవారం సాయంత్రం 4 గంటల సమయానికి గోదావరి ప్రవాహం 19.4 అడుగులకు చేరుకుంది. చింతూరు, వి.ఆర్.పురం, కూనవరంవద్ద కూడా అటు గోదావరికి, ఇటు శబరికి క్రొత్త నీరు చేరుకుంటున్నది. దీంతో పోలవరం ముంపు మండలాలకు ఇప్పుడు వణుకు పుడుతోంది.గత ఏడాది వరదలు భీభత్సం సృష్టించి అనేక గ్రామాలను అతలాకుతలం చేశాయి. 1986 సంవత్సరంలో వచ్చిన భారీ వరదను తలపించే విధంగా గోదావరి గ్రామాలను నీట ముంచిన విషయం తెలిసిందే. ఆ వరదలతో బాధితులు చెట్టు–, పుట్ట, గుట్టల్లో ఎక్కి గుడారాలు వేసుకొని బ్రతుకు జీవుడా అంటూ వర్షాలలో తల దాచుకొని కాలం గడిపారు. చిమ్మ చీకట్లు–, విష పురుగులు మధ్య నరకం చవి చూశారు. గత ఏడాది వరద సహాయక చర్యలు నామ మాత్రంగా అన్నట్లు–ప్రభుత్వం అరకొరగా జరిగాయని ముంపు నిర్వాసితులు ఆందోళన వ్యక్తం చేశారు. భద్రాచలం 47 అడుగులకు వరద చేరితే విలీన మండలాల్లోని పలు గ్రామాలు నీట మునిగే ప్రమాదం ఉంది. ఈ తరుణంలో తెలంగాణాలో వర్షాలు ఉధృతంగా కురుస్తుండటంతో మన్యం వాసుల్లో వరద భయం మొదలైంది. (మిగతా 2లో..)


జై భీమ్





రిజర్వేషన్స్ కావాలా....?

జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కావాలా....?

ఆలోచించండి!

- 1951 లో ఇండియా జనాభ 37 కోట్లు
- 2021 ఇండియా జనాభా 139 కోట్లు
- 2016 లెక్కల ప్రకారం నేషనల్ శాంపిల్ సర్వే (NSSO ) వారు కులాల జనాభా నిష్పతి BC 41% ,SC 20%, ST 9%, OC 30%
- ప్రస్తుతం అనుభవిస్తున్న రిజర్వేషన్స్ BC 27%, SC15.5%, ST 7.5%, OC 50%

ఆలోచించండి!

రిజర్వేషన్ కావాలా? రిప్రజెంటేషన్ కావాలా?

జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్స్ కావాలని ప్రతిపాదిస్తుంది

పూలే అంబెడ్కర్ రాజ్యాధికార సమితి

# అణగారిన వర్గాల ఆయుధం ఓటు


## పార్స్ నేషనల్ కన్వీనర్ డాక్టర్ కె.శివ భాగ్య రావు బహుజన్...



హైదరాబాద్ (ప్రజాపాలన ప్రతినిధి): దోపిడీ వర్గానికి గురవుతున్న వారు ప్రెస్ మీట్ లు ,పోరాటాలు చేసే కంటే వారి ఓటును వారు వారికోసం పనిచేసే వారికి వారి ఓటును ఏసుకోగలిగితే అన్ని సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి నేషనల్ కన్వీనర్ డాక్టర్ కె శివ భాగ్య రావు బహుజన్. మహనీయుడు అంబేద్కర్ కల్పించిన ఓటు అనే ఆయుధాన్ని శక్తిగా మలుచుకుని మన కొరకు పోరాడే వారికి అందలం ఎక్కేలా ఆ ఓటును ఉపయోగిస్తే అంబేద్కర్ కలలు గన్న బహుజన రాజ్యాధికారం సాధించవచ్చున్నారు. బహుజనులు అందరూ ఐకమత్యంగా ఏకతాటి పైకి వచ్చి అంబేద్కర్ ఆశయాల కోసం ఓటు హక్కును వినియోగించు కోవాలన్నారు.అల్ప సంఖ్యాకులైన వారు బహుజనులపై స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుండి పాలకులుగా ఉంటే బహుజనులకు న్యాయం ఎలా జరుగుతుందన్నారు. జనాభా దామాషా ప్రకారం ఎవరెంత మందో వారికి అంతే దామాషా ప్రకారం రిజర్వేషన్లు, రిప్రజెంటేషన్లు దక్కాలన్నారు. మన హక్కులు మనం సాధించాలంటే ఓటు తిరుగులేని ఆయుధం అని,మహనీయుడు అంబేద్కర్ మనకిచ్చిన వరం ఓటు అని అన్నారు.ఎన్ని ప్రెస్ మీట్ లు పెట్టినా, పోరాటాలు చేసినా రాజ్యాధికారం దక్కేది ఒక్క ఓటు తోటే అని బహుజనులు మరువొద్దని ఆయన పిలుపునిచ్చారు.

# వైసీపికి సొంత కార్యాలయం కరువు

గుంటూరు, జులై 15 : ఆంధ్రప్రదేశ్‌లో వైఎస్సార్సీపీ అధికారంలోకి వచ్చి నాలుగేళ్లు దాటిపోయింది. ఆంధ్రప్రదేశ్ రాజధానిని విశాఖపట్నం తరలించాలని ఆ పార్టీ నిర్ణయించి మూడున్నరేళ్లు దాటాయి.రకరకాల కారణాలతో అది నెరవేరలేదు. అదే సమయంలో వైసీపీకి సొంత పార్టీ కార్యాలయం కూడా ఈ నాలుగేళ్లలో ఏర్పాటు చేసుకోలేకపోయింది. ఆంధ్ర ప్రదేశ్‌లో ప్రధాన రాజకీయ పార్టీ, 151మంది ఎమ్మెల్యేలతో అధికారంలో ఉన్న వైఎస్సార్సీపీ సంస్థాగత ఏర్పాట్ల విషయంలో మాత్రం పెద్దగా పట్టనట్టు కనిపిస్తోంది. అధికారంలోకి వచ్చి నాలుగేళ్లు దాటిపోయినా ఆ పార్టీ ఇప్పటికి సొంతంగా పార్టీ కార్యాలయాన్ని కూడా ఏర్పాటు చేసుకోలేక పోయింది. ఇప్పటికీ అద్దె భవనంలోనే పార్టీ కార్యక్రమాలను నడిపిస్తోంది. అధికారంలో ఉన్న వైఎస్సార్సీపీ విధానపరమైన నిర్ణయాల్లో భాగంగా రాజధానిని రాష్ట్రంలోని మూడుప్రాంతాలకు విస్తరించాలని భావించింది. అభివృద్ధి ఒకే ప్రాంతంలో కేంద్రీకృతమై ఉండటం వల్ల లాబం కంటే నష్టమే ఎక్కువ జరుగుతుందని ఆ పార్టీ భావిస్తోంది. రాయలసీమ, ఆంధ్రా,ఉత్తరాంధ్ర ప్రాంతా లకు అభివృద్ధి విస్తరించాలని ఆ పార్టీ భావించింది. అమరావతిలో శాసన రాజధాని మాత్రమే కొనసాగించి, రాయల సీమకు న్యాయ రాజధాని, విశాఖపట్నంకు పరిపాలనా రాజధాని తరలించాలని అసెంబ్లీ ప్రకటించారు. రాజధాని తరలింపు వ్యవహారంలో మూడున్న రేళ్లలో పెద్దగా పురోగతి సాధించలేక పోయారు. రాజధాని ప్రాంతానికి



భూములు ఇచ్చిన రైతులతో పాటు ప్రతిపక్షాలుఈ నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. మరోవైపు ముఖ?యమంత్రి విశాఖ నుంచి పాలన సాగించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేసుకుంటున్నారు. సెప్టెంబర్ నాటికి విశాఖ నుంచి పరిపాలన మొదలవుతుందని ఇప్పటికే ప్రకటించారు.రాజధాని విషయాన్ని పక్కన పెడితే నాలుగేళ్లుగా అధికారంలో ఉన్నా సొంత పార్టీకి కార్యాలయ నిర్మాణంపై కూడా వైసీపీ అధిష్టానం పెద్దగా పట్టించుకోనట్టు కనిపిస్తోంది. రాష్ట్ర విభజన జరిగిన వెంటనే వామపక్షాలు తమ కేంద్ర పార్టీ కార్యాలయాలను విజయవాడ తరలించాయి. ఉమ్మడి రాష్ట్రంలో ఆ పార్టీలకు ఉన్న ఆస్తుల్ని పంచేసుకుని విజయవాడలో సొంతంగా కార్యాలయాలు నిర్మించుకున్నారు. విజయవాడలో సిపిఐ, సిపిఎం పార్టీలు పార్టీ కార్యకలాపాల కోసం సొంతంగా భారీ భవనాలు నిర్మిం చుకున్నాయి. కాస్త ఆలస్యంగా అయినా టీడీపీ కూడా 2018 నాటికి సొంత పార్టీ ఆఫీసును ఏర్పాటు చేసుకుంది. జనసేన కూడా గత ఎన్నికలకు ముందే మంగళగిరిలో భారీ స్థలంలో పార్టీకార్యాలయాన్ని ఏర్పాటు చేసుకుంది. తాజాగా పవన్ కళ్యాణ్ తన బసను కూ?డా అందులోనే ఏర్పాటు చేసుకున్నారు. బీజేపీ కూడా జాతీయ పార్టీ స్థాయికి తగ్గట్టుగా విజయవాడలో కార్యాలయాన్ని ఏర్పాటు చేసుకుంది.2014 ఎన్నికల తర్వాత రాష్ట్ర రాజకీయం విజయవాడ మారిన తర్వాత వైఎస్సార్సీపీ కార్యక్రమాల కోసం విజయవాడలో తాత్కలిక కార్యాలయాన్ని ఏర్పాటు చేశారు. మాజీ మంత్రి కొలుసు పార్థసారథి స్థలంలో దానిని నిర్మించారు. పార్టీ అవసరాలకు ఏ మాత్రం సరిపోక పోవడంతో 2019 ఎన్నికలకు ముందు తాడేపల్లిలో అద్దె భవనంలోకి కార్యాలయాన్ని మార్చారు. ప్రస్తుతం కార్యాలయం ఉన్న భవనం పార్టీ అవసరాలకు సరిపోడే స్థాయిలో లేకపోయినా దాంట్లోనే నెట్టుకొస్తున్నారు. తాడేపల్లిలో ఇరుకు మార్గంలో ఉన్న భవనం నుంచి దాదాపు ఐదేళ్లుగా పార్టీ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. కనీసం వాహనాలకు పార్కింగ్ కూడా సరిగా లేని ప్రాంతంలో అది కొనసాగుతోంది.వైసీపీ నేతలు తలచుకుంటే తాడేపల్లి పరిసర ప్రాంతంలోనే కాస్త విశాలమైన కార్యాలయాన్ని ఏర్పాటు చేసుకోవడం పెద్ద విషయం ఏమి కాదు. పార్టీ అధికారంలోకి వచ్చిన తొలినాళ్లలో సొంత కార్యాలయం ఏర్పాటవుతుందని ప్రచారం జరిగినా, ఏడాదిలోపే కోవిడ్ ముంచుకు రావడం, దాదాపు రెండేళ్లు కోవిడ్‌తోనే సరిపోవడం తోనే అది కాస్త మరుగున పడిపోయింది. దీంతో పార్టీ కార్యాలయ నిర్మాణం అటకెక్కింది. విజయవాడలో పార్టీ కార్యాలయ నిర్మాణం కోసం స్థలాన్ని లీజుకు తీసుకున్నా ఆ పనులు ప్రారంభం కాలేదు. రాష్ట్ర వ్యాప్తంగా చాలా ప్రాంతాల్లో పార్టీ కార్యాలయాల ఏర్పాటు కోసం ప్రభుత్వ స్థలాలు లీజు ప్రతిపాదికన తీసుకున్నా పనులు ప్రారంభించిన దాఖలాలు లేవు.రాజధాని తరలి వెళితే విశాఖలో ప్రధాన కార్యాలయం ఏర్పాటవుతుందనే ఉద్దేశంతో ప్రస్తుతానికి అద్దె భవనంలోనే పార్టీ కార్యక్రమాలు నడుస్తున్నాయని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ప్రస్తుతం ఉన్న కార్యాలయం రాష్ట్రంలో అధికార పార్టీ స్థాయి తగ్గట్టు లేదనే అభిప్రాయం ఆ పార్టీ వర్గాల్లోనే ఉంది. ముఖ్యమంత్రి ఎప్పుడు పార్టీ కార్యాలయానికి వచ్చే పరిస్థితి లేకపోవడంతో ఉన్న దాంతోనే సర్దుకుపోతున్నట్లు చెబుతున్నారు.

పార్టీలో ముఖ్య నేతలైన సజ్జల, సాయిరెడ్డి, సుబ్బారెడ్డి వంటి వారు మినహా పార్టీ అధ్యక్షుడు ఎప్పుడూ కార్యాలయానికి రానందునే చిన్న కార్యాలయంతో సర్దుకు పోతున్నారు. రాజధాని ఎక్కడ ఏర్పాటైనా ప్రస్తుతం పార్టీ నడుస్తున్న చోట కూడా తగిన కార్యాలయం ఏర్పాటు చేస్తే బాగుండేది. రాజధాని లేని రాష్ట్రంలో, అధికార పార్టీకి సొంత కార్యాలయం కూడా లేకుండా పోయిందని విమర్శలు రాకముందే ఆ పార్టీ మేల్కొంటుందో లేదో చూడాలి.

# జోరు పెంచిన ఏపీసీసీ

విజయవాడ, జులై 14, :ఏపీలో ఉనికి కోల్పోయిన కాంగ్రెస్ పార్టీ పూర్వ వైభవం తెచ్చేందుకు ఆ పార్టీ నాయకత్వం ప్రయత్నాలు ప్రారంభించింది. రాష్ట్ర విభజన తర్వాత అధ్యక్షులు మారినా పార్టీ పరిస్థితి మాత్రం మెరుగు పడలేదు. కర్ణాటకలో గెలుపుతో ఏపీలో కూడా శక్తి పుంజుకోడానికి ఆ పార్టీ ప్రయత్నాలు ప్రారంభించింది. ఏపీలో దాదాపుగా కనుమరుగైన కాంగ్రెస్ పార్టీలో కొత్త ఉత్సాహాన్ని నింపే ప్రయత్నాలు ప్రారంభం అయ్యాయి. ఏపీసీసీ ఆధ్వర్యంలో విజయవాడలో నిర్వహించిన మౌన సత్యాగ్రహం కార్యక్రమం విజయవంతం కావడం కాంగ్రెస్ శ్రేణుల్లో నూతన ఉత్సాహాన్ని నింపింది. విభజన తరువాత ఆంధ్రప్రదేశ్ లో పూర్తిగా తుడిచి పెట్టుకు పోయిన కాంగ్రెస్ పార్టీకి సత్యాగ్రహ కార్యక్రమం ఒక విధంగా ఊపిరి అందించింది. 2024 జరిగే సార్వత్రిక ఎన్నికలకు ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్ని సెమీ ఫైనల్స్‌గా ఆపార్టీ భావిస్తోంది. కర్ణాటక గెలుపుతో అన్ని రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలని ఆ పార్టీ నాయకత్వం ఆదేశించింది. రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు కూడా ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీపై ప్రభావం చూపుతాయని ఆ పార్టీ నేతలు భావిస్తున్నారు. కర్ణాటక ఇచ్చిన విజయంతో మిగిలిన రాష్ట్రాలలో కూడా విజయం సాధించాలని కాంగ్రెస్ అధిష్టానం ప్రణాళికలు రచిస్తోంది.నాలుగు రాష్ట్రాల్లో ఓటర్లు కాంగ్రెస్ పక్షాన ఉంటే మాత్రం 2024 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీనే బీజేపీకి ప్రధాన ప్రత్యర్థి అవుతుందని అంచనా వేస్తున్నారు. యూపీఏ భాగస్వామ్య పక్షాలు కూడా కాంగ్రెస్ నేతృత్వంలో పని చేయడానికి ఎటువంటి అభ్యంతరాలు వ్యక్తం చేసే అవకాశం ఉండదని ఆ పార్టీ నేతలు చెబుతున్నారు.రాబోయే ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో విజయంతోనే రాహుల్ గాంధీకి కూడా బీజేపీని వ్యతిరేకించే రాజకీయాల పక్షాలకు నాయకత్వం వహించే అవకాశాలు దక్కుతాయని భావిస్తున్నారు.ఈ అంశాలు అన్నీ ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ భవిష్యత్తుపై ప్రభావం చూపుతాయని ఆ పార్టీ నాయకులు అంచనా వేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే అసెంబ్లీ ఎన్నికలు జరిగే రాష్ట్రాల్లో ? విజయం సాధించడానికి కాంగ్రెస్ అధిష్టానం తన సర్వ శక్తులూ ఒడ్డి పోరాడుతోంది. కాంగ్రెస్‌కు సంబంధించి ఆంధ్రప్రదేశ్ లో ఇప్పటికిప్పుడు పూర్తి స్థాయిలో పార్టీ బలోపేతం అయ్యే పరిస్థితులు కనబడక పోయినా.. అధ్యక్షులుగా గిడుగు రుద్రరాజు బాధ్యతలు స్వీకరించిన, ఏపీ ప్రధాన కార్యాల యంలో సందడి మొదలైంది. వారంలో నాలుగు రోజులు ఆంధ్రరత్న భవన్ లోనే ఉంటూ కార్యకర్తలకు అందుబాటులో ఉంటున్నారు. ఎప్పుడూ సమావేశాలు, సమీక్షలూ నిర్వహిస్తూ శ్రేణుల్లో ఉత్సాహం నింపుతున్నారు. మరో మూడు రోజులు రాష్ట్ర పర్యటనల్లో భాగంగా జిల్లాల్లో పర్యటిస్తున్నారు? ఏపీలో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తేవాలని ప్రయత్నిస్తున్నారు.2014 రాష్ట్ర విభజన తరువాత దేశవ్యాప్తంగా కూడా కాంగ్రెస్ కు ఎదురుగాలి వీచింది. అప్పటి వరకు కాంగ్రెస్ కు కంచుకోటగా ఉన్న ఆంధ్రప్రదేశ్ లో కనీసం కార్పొరేటర్ సీటు గెలవడం కూడా కష్టంగా మారింది. కార్యకర్తలు లేక, నేతలు రాక కొన్ని సంవత్సరాలు ఆంధ్రరత్న భవన్ వెలవెల బోయింది. ఈ నేపథ్యంలో రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షులుగా గిడుగు రుద్రరాజు బాధ్యతలు స్వీకరించిన తరువాత రాష్ట్ర కాంగ్రెస్ ను గాడిన పెట్టే ప్రయత్నాలు ప్రారంభించారు. తన అనుభవంతో గ్రూపు రాజకీయాలను సమన్వయం చేసుకుంటూ పార్టీలో జవ సత్వాలు నింపేందుకు ప్రయత్నిస్తున్నారు. ఆంధ్రరత్న భవన్ లోనే మకాం వేసి కార్యకర్తలకు తాను అండగా ఉంటానని సంకేతాలు పంపుతు న్నారు. విజయవాడ కేంద్రంగా రాష్ట్ర కాంగ్రెస్‌కు శస్త్ర చికిత్స చేసి మరలా పునర్వైభవం తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తున్నారు. గతంలో కాంగ్రెస్ లో ఉండే ప్రత్యేక సంస్కృతి భిన్నంగా గ్రూపుల్ని కట్టడి చేయడంలో అధిష్టానం కూడా గిడుగు రుద్రరాజుకు భరోసా ఇచ్చింది. పార్టీ కార్యక్రమాల నిర్వహణకు సహాయ, సహకారాలు అందిస్తోంది. ఒకప్పుడు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి బలమైన ఓటు బ్యాంకుగా ఉంటూ ప్రస్తుతానికి కొంత దూరమైన మైనార్టీలు, ఎస్సీలు, బీసీలపైనా ప్రత్యేకంగా దృష్టి సారించారు.బీజేపీ యూనిఫాం సివిల్ కోడ్ తీసుకురావాలని భావిస్తున్న నేపథ్యంలో ఢిల్లీ నుంచి వచ్చిన కాంగ్రెస్ పెద్దల ఆధ్వర్యంలో 13 జిల్లాల మైనార్టీ నేతలతో సమావేశాలు నిర్వహించారు. యూసీసీలో అభ్యంతరకరమైన అన్ని అంశాలపై చర్చించారు. ఎస్సీ, బీసీ నేతలతో కూడా నిరంతరం మంతనాలు జరుపుతూ పాత కేడర్ ను మరలా సొంత గూటికి తెచ్చేందుకు ప్రయత్నిస్తున్నారు. అందరినీ కలుపుకుపోవడం ద్వారా 2024 సార్వత్రిక ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్‌లో బోణీ కొట్టాలని ప్రయత్నం చేస్తోంది

# బెంగళూరులో భేటీ కానున్న ప్రతిపక్షాలు..

(మొదటి పేజీ తరువాయి)

మొత్తంగా ఈ సమావేశంలో బీజేపీని వ్యతిరేకించే అన్ని పార్టీలను ఒక వేదికపై తీసుకొచ్చి బలప్రదర్శన చేయాలని కాంగ్రెస్ చూస్తోంది. సమావేశాన్ని ఏర్పాటు చేస్తున్న కాంగ్రెస్‌తో పాటు తృణమూల్ కాంగ్రెస్, ఆమ్ ఆద్మీ పార్టీ, డీఎంకే, జేడీ(యూ), ఆర్జేడీ, సీపీఐ, సీపీఐ (ఎం), ఎన్సీపీ (శరద్ పవార్ వర్గం), శివసేన (ఉద్ధవ్ థాక్రే వర్గం), సమాజ్ వాదీ పార్టీ, నేషనల్ కాన్ఫరెన్స్, పీడీపీ, సీపీఐ (ఎంఎల్), జేఎంఎం, ఆర్ఎల్డీ, ఆర్ఎస్పీ, ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్, కేరళ కాంగ్రెస్ (ఎం), వీసీకే, ఎండీఎంకే, కేడీఎంకే, కేరళ కాంగ్రెస్ (జే), ఫార్వర్డ్ బ్లాక్ పార్టీలు హాజరుకానున్నాయి.

**మమతకు సోనియా ఫోన్**

కాంగ్రెస్ ఏర్పాటు చేసిన బెంగళూరు సమావేశానికి 24 పార్టీలు హాజరయ్యేందుకు సుముఖత వ్యక్తం చేశాయి. అయితే కాలికి తగిలిన గాయం కారణంగా తాను రాలేకపోతున్నానంటూ తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి మమత బెనర్జీ సందేశం పంపించారు. తనకు బదులుగా ప్రతినిధిని పంపిస్తానని కూడా చెప్పారు. కానీ వేదికపై మమత బెనర్జీ లేకపోతే కనిపించే లోటు, వెలితి గురించి కాంగ్రెస్ కలత చెందింది. అసలు కారణమేదైనా.. ప్రతిపక్షాల్లో ఐక్యత లేదని అధికార కూటమి దుష్ప్రచారం చేసే అవకాశం కూడా ఉంటుందని భావించిన కాంగ్రెస్, ఎలాగైనా సరే ఆమెను ఒప్పించాలని నిర్ణయించుకుంది.ఏకంగా సోనియా గాంధీయే స్వయంగా రంగంలోకి మమత బెనర్జీకి ఫోన్ చేశారు. గాయం గురించి ఆరా తీసి, పరామర్శించడంతో పాటు వీలు కుదిరితే బెంగళూరు భేటీకి రావాలని కోరారు. పాట్నా సమావేశానికి రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే హాజరవగా.. బెంగళూరు సమావేశాన్ని నిర్వహిస్తున్నదే కాంగ్రెస్ కాబట్టి తాను కూడా సమావేశంలో పాల్గొంటానని సోనియా గాంధీ చెప్పినట్టు తెలిసింది. సోనియా ఫోన్‌తో మమత కూడా మనసు మార్చుకున్నట్టు సమాచారం.

**భేటీలో ఉమ్మడి ఎజెండా ఖరారు?**

దేశవ్యాప్తంగా భారతీయ జనతా పార్టీ 40% కంటే తక్కువ ఓట్లతోనే అన్ని సీట్లు గెలుపొంది అధికారం సాధించడం వెనుక ఆ పార్టీని వ్యతిరేకించే ఓట్లు చీలడమేనని ప్రతిపక్ష పార్టీలు భావిస్తున్నాయి. 2019 సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీ 37.36 శాతం ఓట్లతో 303 స్థానాల్లో సొంతంగా గెలుపొందింది. 60% కంటే ఎక్కువ ఓటర్లు బీజేపీని వ్యతిరేకిస్తున్నప్పటికీ ఆ ఓట్లు వేర్వేరు పార్టీల మధ్య చీలిపోయినట్టు ఈ గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. ఈసారి బీజేపీ బలం మరింత పెరిగినా సరే.. వ్యతిరేకించే ఓట్లను ఏకతాటిపైకి తీసుకొస్తే ధీటుగా ఎదుర్కోవచ్చని ప్రతిపక్షాలు అంచనా వేస్తున్నాయి.ఆ క్రమంలోనే 'ఉమ్మడి అభ్యర్థి' ప్రతిపాదన తెరపైకి వచ్చింది. పాట్నా సమావేశంలో ఇదే అంశంపై ప్రధానంగా చర్చ జరిగింది. దేశవ్యాప్తంగా కనీసం 450 నియోజకవర్గాల్లో బీజేపీకి వ్యతిరేకంగా ప్రతిపక్షాలు ఉమ్మడి అభ్యర్థిని బరిలోకి దింపాలని నిర్ణయం తీసుకుంది. అయితే ఈ నిర్ణయాన్ని అమలు అంత ఆషామాషీ విషయమేమీ కాదు. ప్రతిపక్షాల సమావేశానికి హాజరైనంత మాత్రాన అందులో ఉన్న పార్టీలన్నీ మిత్రపక్షాలేమీ కాదు. ఒక్కో రాష్ట్రంలో ఒక్కో రకంగా ఆయా పార్టీల మధ్య రాజకీయ వైరం ఉంది. ఇలాంటప్పుడు ఉమ్మడి అభ్యర్థిని ఎంపిక చేయడం అంత సులభం కాదు. టికెట్ ఆశించి భంగపడిన అభ్యర్థులు తిరుగుబావుటా ఎగరేసే అవకాశాలు కూడా లేకపోలేదు. ఇలాంటి పరిణామాలన్నింటినీ దృష్టిలో పెట్టుకుని బలమైన ఉమ్మడి అభ్యర్థిని ఎంపిక చేయడం కోసం కార్యవర్గాలను ఏర్పాటు చేయాలని ప్రతిపక్ష పార్టీలు భావిస్తున్నాయి. బెంగళూరు సమావేశంలో ఉమ్మడి ఎజెండాను ఖరారు చేసి, అమలు చేయడం కోసం మూడు కమిటీలను ఏర్పాటు చేసే అవకాశం ఉంది.

# గోదారమ్మకు వరద ..

(మొదటి పేజీ తరువాయి)

**ఇళ్ల కోసం వేట**

చింతూరు మన్యంలో నాలుగు విలీన మండలాల్లో గత జూలై, ఆగష్టు నెలల్లో వచ్చిన వరద మళ్లీ ఇప్పుడు కూడా వస్తే మా పరిస్థితి ఏమిటోనని భయంతోనే ముందుగానే ఆ వరదల్లో తలదాచుకునేందకు గోదావరి పరీవాహక ప్రాంతాల ప్రజల్ను ముందుగానే సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్ల?టట ప్రయత్నాలు మొదలుపెట్టారు. ఈ నేపధ్యంలోనే చింతూరు, విఆర్ పురం, కూనవరం, ఎటపాక మండలాల్లోని లోతట్టు ప్రాంత వాసులు మైదాన ప్రాంతాల్లో, సురక్షిత ప్రాంతాల్లో ఉండేందుకు సిద్ధమై ఇళ్ళ వేట మొదలు పెట్టారు. ఈ క్రమంలోనే వి.ఆర్.పురం మండలంలోని వరద ముంపునకు గురయ్యే గ్రామాల ప్రజలు గుట్టల్లో పాకలు, గుడారాలు నిర్మించుకుంటున్నారు. ఇప్పటికే శ్రీరామగిరి గ్రామస్థులు ముందుగానే అక్కడ ఉన్న గుట్టలపై గుడరాలతో పాటు గూళ్ళను నిర్మించుకుంటున్నారు. ఏజెన్సీలో ఉన్న పళంగా వర్షాలు పడుతున్న నేపథ్యంలో దీనికి తోడు ఎగువ గోదావరి కురిసే వర్షాలు ఎక్కువైతే గోదావరి వస్తుందని భావించిన అనేక గ్రామాల వారు ముందుగా సురక్షిత ప్రదేశాలలో తలదాచుకునేందుకు గుట్టల్లో పాకలు సిద్ధం చేసుకుంటున్నారు.

**కాఫర్ డ్యాం వల్లే అప్పుడు వరద**

పోలవరం ప్రాజెక్ట్ కాఫర్ డ్యాం వలనే గత ఏడాది వరద బీభత్సం సృష్టించిందనేది విలీన మండలాల్లోని నిర్వాసితుల వాదన. పునరావాసం ప్యాకేజీ ఇవ్వకుండా ప్రాజెక్టు పనులు పూర్తి చేస్తున్న ప్రభుత్వం ఇంకా అనేక ముంపు గ్రామాలకు పున రావాసం చూపలేదని, ప్యాకేజీ చెల్లించలేదని నిర్వాసితులు వాపోతున్నారు. మొదటి కాంటూర్‌లోని 18 గ్రామాలు ఉన్నప్పటకీ గత ఏడాది వచ్చిన వరద రెండవ కాంటూర్ దాటి గ్రామాలను ముంచెత్తిందని బాధిత గ్రామాల ప్రజలు వాపోతున్నారు. ఇదంతా కాఫర్ డ్యాం వలనే జరిగి ఉంటుందని వరద బాధితులు ఆరోపిస్తున్నారు.

**సహాయం అంతంత మాత్రమే**

మన్యంలో గత ఏడాది వచ్చిన గోదావరి వరదలకు ప్రభుత్వము అరకొరగానే సహాయక చర్యలు చేపట్టిందని ముంపు మండలాల ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇళ్ళు కొట్టు-కుపోయి దెబ్బతిన్న ఇళ్లకు అరకొరగా కొన్ని గ్రామాలకు పరిహారం ఇచ్చి చేతులు దులుపకుందని నిర్వాసితులు వరద బాధితులు ఆరోపిస్తున్నారు.

# మాదిగలకు సముచిత స్థానం కల్పించిన నాయకుడు వైయస్ జగన్

**మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ గా కందుల ఎజ్రా**

**జన్మభూమి కమిటీలు పెట్టి నప్పుడు ఎందుకు మాట్లాడలేదు పవన్ కళ్యాణ్**

**పవన్ కళ్యాణ్ చంద్రబాబుకు అమ్ముడుపోయాడు పవన్ ప్యాకేజి స్టార్**

**ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు అండగా ఉండే పార్టీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ**

**నరసరావుపేట శాసనసభ్యులు గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి**



పల్నాడు జిల్లా. నరసరావుపేట. మార్చి 15 (ప్రజా పాలన ప్రతినిధి.): మాదిగలకు సముచిత స్థానం కల్పించిన నాయకుడు వైయస్ జగన్ అని మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ గా కందుల ఎజ్రా నియమించినట్లు నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం పార్టీ కార్యాలయంలో నూతనంగా డైరెక్టర్ పదవిని పొందిన కందుల ఎజ్రా కు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం మాదిగలు ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డిని పూలదండలతో శాలువాలతో ఘనంగా సన్మానించారు .ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ గోపిటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ఏ పార్టీ చేయని విధంగా మాదిగలకు సముచిత స్థానం కల్పించిన పార్టీ వైఎస్ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. పవన్ కళ్యాణ్ వాలంటీర్లను చులకనగా మాట్లాడటం సరైన పద్ధతి కాదని అన్నారు. ఈరోజు వాలంటరీ వ్యవస్థ ద్వారానే ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందిస్తున్నామని అన్నారు. మాదిగలకు ఎంతో గౌరవించి వారి అభివృద్ధికి ఎంతో తోడ్పడుతూ రాజకీయంగా మాదిగల ఎదుగుదలకు మంచి పదవులు ఇస్తున్న నాయకుడు వైఎస్ జగన్ అని అన్నారు. ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ గా మాదిగ కులానికి చెందిన కందుల ఎజ్రా ను, మాల కులానికి చెందిన సుజాత పాలకు డైరెక్టర్ ను, ఎస్టీ కార్పొరేషన్ కు పాలపర్తి వెంకటేశ్వర్లకు, మైనార్టీ కార్పొరేషన్ కు ఖాజావలి మాస్టారికి, నరసరావుపేట మార్కెట్ యార్డ్ చైర్మన్ హనీఫ్ కు బీసీలకు స్వామి మాస్టర్ మరో నలుగురు కు డైరెక్టర్ ఇచ్చామని నరసరావుపేట ఎంపీపీ బీసీకి ఇచ్చామని ,రొంపిచర్ల మార్కెట్ యార్డ్ బీసీ కి ఇచ్చామని అన్నారు. కులమతాలకు అతీతంగా ప్రతి కులానికి వైయస్సార్ ప్రభుత్వం అండగా ఉండి వారి అభివృద్ధికి తోడ్పడుతుందని అన్నారు .పవన్ కళ్యాణ్ సిగ్గులేని మాటలు మాట్లాడుతున్నాడని అతనికి రాజకీయాలంటే తెలియదని అన్నారు. చిల్లర మాటలు చిల్లర వెధవలు మాట్లాడటం మానేయాలని అవేమీ పట్టించుకునే అవసరం లేదని అన్నారు. సిగ్గులేని వెధవలు మాట్లాడేది ఎవరో పట్టించుకోవద్దని అన్నారు. వాలంటీ వ్యవస్థ ద్వారా ఎన్నో కార్యక్రమాలు రాష్ట్రంలో జరుగుతున్నాయని అన్నారు. ఎస్సీలకు అండగా జగన్మోహన్ రెడ్డి ఉన్నారని అన్నారు ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఆంధ్ర ప్రదేశ్ ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ కందుల ఎజ్రా మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్, నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. బడుగు బలహీన వర్గాలకు అండగా ఉన్న నాయకుడు ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి అని వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఎస్సీలకు వాళ్ళ అభివృద్ధికి ఎన్నో సంక్షేమ పథకాలు అందిస్తూ డైరెక్టర్ పదవులు అందిస్తూ ఆర్థికంగా రాజకీయంగా ఎంతగానో బలోపేతం చేసిన నాయకుడు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. రానున్న ఎన్నికలలో ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకొని మూడోసారి హ్యాట్రిక్ కొట్టాలని కందుల ఎజ్రా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు వెంకటేశ్వర్లు, సుజాత పాల్ ,స్వామి మాస్టర్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పంగులూరి విజయ్ కుమార్, అచ్యుతరావు, గాబ్రియేల్, తదితర నాయకులు పాల్గొన్నారు.

## జగనన్నకు పాలాభిషేకం



సత్తెనపల్లి: ప్రజాపాలన ప్రతినిధి: భూమిలేని దళిత,బడుగు బలహీన వర్గాలకు చెందిన 46,935 మందికి 54,129.45 ఎకరాల భూ పంపిణీ కొరకు, దళితులకు స్మశాన వాటిక కోసం ప్రతి గ్రామంలో ఎకరా భూమిని కేటాయిస్తూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో మంత్రిమండలి తీర్మానం చేయడం పట్ల దళిత సంఘాల నేతలు వర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం సత్తెనపల్లి పట్టణ కార్యాలయంలో పల్నాడు జిల్లా ఎస్ సి సెల్ అధ్యక్షులు చిలక జైపాల్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి జగన్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చిన ఎన్నేళ్ల తర్వాత ఎస్సీ కాలనీలకు స్మశాన వాటికల సమస్యను గుర్తించి ఎకరా భూమిని కేటాయించడం చారిత్రాత్మక నిర్ణయం అన్నారు. పట్టణ కన్వీనర్ సహారా మౌలాలి, మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ నాగూర్ మీరాన్ , వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పెండెం బాబురావు, ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు యాసారపు బాబు, మండల ఎస్సీ సెల్ నాయకులు నందిగం ఎలమంద , నందిగం ఆదాం చిలక రమణయ్య, మోషే, గొల్లపల్లి నాగేశ్వరరావు, బట్లూరు కోటేశ్వరరావు, చిలక డాని, దార్ల కొండలు, గుంటూరు నతానేలు, పైద్ర సుబ్బారావు, బొక్క ఎహోను,చిలక నాగేశ్వరావు, పెద్దింటి నాగేశ్వరావు, నందిగం దావీదు, బొగ్గావార్పు గోపయ, తదితరులున్నారు.

## జగనన్న సురక్ష క్యాంపులలో ఎమ్మెల్సీ మొండితోక అరుణ్ కుమార్



కంచికచర్ల జులై 15 ప్రజాపాలన ప్రతినిధి కంచికచర్ల పెండ్యాల గ్రామాలలో జగనన్న సురక్ష క్యాంపులను ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు గా ఎమ్మెల్సీ మొండితో అరుణ్ కుమార్ పాల్గొని సం బంధిత అర్జీదారులకు ధ్రువపత్రాలు తదితరాలు అం దజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూజ గనన్న ప్రభుత్వం పేద ప్రజలకు మరిన్ని సౌకర్యాలు అందజేయాలని, గ్రామాల్లో ఎవరైనా అర్హులైన వారు మిగిలి ఉంటే పథకాలు అందజేయాలనే లక్ష్యంతోనే సురక్ష కార్యక్రమం అమలు చేస్తున్నామన్నారుఅర్హతే ప్రామాణికంగా కులం, మతం, పార్టీలు చూడకుండా సంక్షేమ పథకాలు అందజేస్తున్న ఘనత ముఖ్యమం త్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వానిదన్నారు. చంద్రబాబు ప్రభుత్వంలో మాదిరిగా మధ్యవర్తులు, బ్రోకర్లు, దళారుల వ్యవస్థకు చరమగీతం పాడిన ము ఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డ న్నారుఈ కా ర్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, వై యస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పా ల్గొన్నారు.

## ప్రతి ఒక్కరికి మంచి చేయాలన్నదే ముఖ్యమంత్రి వై యస్ జగన్ సిద్ధాంతం: ఎమ్మెల్యే మొండితోక జగన్ మోహన్ రావు



వీరులపాడు జూలై 15 ప్రజాపాలన ప్రతినిధి: మండలంలోని గోకరాజు పల్లి గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగాశనివారం ప్రతి గడపకు వెళ్లి ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ - ప్రజల సమస్యలను శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు అడిగి తెలు సుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనకు ఓట్లు వేసిన వారితో పాటు ఓట్లు వేయని వా రికి కూడా మంచి చేయాలన్నదే ముఖ్యమంత్రి వైయ స్ జగన్ మోహన్ రెడ్డి సిద్ధాంతమన్నారు. అందుకే అధికారంలోకి వచ్చిన మొదటి రోజు నుంచి ఎక్కడ పక్షపాత ధోరణి లేకుండా అర్హతే ప్రామాణికంగా రాజకీ య పార్టీలు, కుల మతాలకు అతీతంగా అందరికీ స మానంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తూ వారికి మంచి చేస్తున్నారని తెలిపారు. ఆ పార్టీ ఈ పార్టీ అని లేకుండా అర్హత ఉంటే చాలు వైయస్ జగన్ మోహన్ రెడ్డి బటన్ నొక్కుతారని, సంక్షేమ పథకాలు డబ్బులు వారి ఖాతాలో జమవుతాయనే నమ్మకం తెలుగుదే శం పార్టీ వారిలో సైతం ఉందన్నారు.కానీ నేడు ఆ వ్య వస్థకు ఆ పరిస్థితికి స్వస్తి పలికి రాజకీయాల్లోనే నూ తన ఒరవడికి శ్రీకారం చుట్టి అందరిని సమానంగా భావించి పరిపాలన మంచి మనసున్న నేత వైయస్ జగన్ అని కొనియాడారు. రానున్న ఎన్నికల్లో వైయస్ జగన్ మోహన్ రెడ్డి కి తమ మద్దతు తెలిపి మరోసారి గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## కనీవిని ఎరుగని రీతిలో సురక్ష కార్యక్రమం: ప్రభుత్వ విప్, సామినేని ఉదయభాను





జగ్గయ్యపేట జులై 15 ప్రజాపాలన ప్రతినిధి మండల పరిధిలోని బండిపాలెం గ్రామంలో జగనన్న సురక్ష కార్యక్రమంలో ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను దేవినేని అవినాష్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో భాగంగాభాను మాట్లాడుతూదేశ చరిత్రలో ఎక్కడా లేనివిధంగా ప్రభుత్వ అధికారులే గ్రామాలకు వచ్చి ప్రజా సమస్యలు తెలుసుకోవడమే కాకుండా వాటిని పరిష్కరించేందుకు క్యాంపులు నిర్వహించడం ఒక జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలోనే చూస్తున్నామన్నారు గత ప్రభుత్వ హయాంలో ప్రజ లు సమస్యలు తీర్చాలంటూ అధికారుల చుట్టూ తిరిగేవారని,నేడు మన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాలనలో అధికారులే ప్రజల వద్దకు వెళ్లి సమ స్యలు తెలుసుకొని వాటిని పరిష్కరిస్తున్నారని అన్నా రు. ఏవైనా చిన్న చిన్న కారణాలు సాంకేతిక లోపంతో అర్హత ఉండి పథకాలు అందని వారిని గుర్తించి పథ కాలు అందించేందుకే జగనన్న సురక్ష కార్యక్రమం ని ర్వహించడం జరుగుతుందని తెలిపారు.అనంతరం లబ్ధిదారులకు ఉ చితంగా ధ్రువపత్రాలను అందజేశా రు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు,వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీముఖ్యనాయకు లు,కార్యకర్తలు,అభి మానులు పాల్గొన్నారు.

## ఇంటి వద్దకే ప్రభుత్వ సేవలు

**" జగనన్న సురక్ష " ధ్రువీకరణ పత్రాల పంపిణీలో మంత్రి అంబటి**



సత్తెనపల్లి:ప్రజాపాలన :ప్రభుత్వ యంత్రాంగం నేరుగా మీ ఇంటికి వచ్చి, మీ సమస్యలను అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి , అవసరమైన ధృవీకరణ పత్రాలకు ప్రత్యేక శిబిరాన్ని ఏర్పాటు చేసి లిగౌరవనీయంగా మీ సమస్యల పరిష్కరిస్తూ..., ధ్రవీకరణ పత్రాలు అందించడమే జగనన్న సురక్ష కార్యక్రమమని రాష్ట్ర జలవనరుల శాఖామాత్యులు అంబటి రాంబాబు అన్నారు.లి శనివారం పట్టణంలోని 08 వార్డు సచివాలయం పరిధిలో 25,26 వార్డుల జగనన్న సురక్ష శిబిరంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.ఈ సందర్భంగా మంత్రి అంబటి మాట్లాడుతూ విద్యార్థులు ,నిరుద్యోగులు ప్రభుత్వ ధ్రువీకరణ పత్రాల కోసం రోజుల తరబడి కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి నుంచి నేరుగా మీ చెంతకే ప్రభుత్వ ధ్రువీకరణ పత్రాలను అందిస్తున్న సరికొత్త ఆలోచన ఇది అన్నారు .వాలంటీర్లు, గృహ సారధులు, సచివాలయ కన్వీనర్లు, జెసిఎస్ ఇన్చార్జి లు, ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ యంత్రాంగం సమస్తం ప్రజాసేవకి అంకితమవుతుతూ.. ప్రజల వద్దకే నిజమైన పరిపాలనను సాక్షాత్కారం చేస్తున్న ఈ సురక్ష కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్ పర్సన్ చల్లంచర్ల లక్ష్మీ తులసి అధ్యక్షత వహించారు. 08 వార్డు సచివాలయం పరిధిలో 979 గృహాలకు గాను 729 సర్వే నిర్వహించగా, 646 దరఖాస్తులకు గాను 637 అర్జీలకు, పరిష్కారాలు, ధ్రువీకరణ పత్రాలు అందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ నాయకులు చల్లంచర్ల సాంబశివరావు, వైయస్సార్సీపి రాష్ట్ర కార్యదర్శి నిమ్మకాయల రాజనారాయణ ,వైస్ చైర్మన్ లు షేక్ నాగూర్ మీరాన్ కోటేశ్వరావు నాయక్, పట్టణ కన్వీనర్ సహారా మౌలాలి, పక్కాల సూరిబాబు, సిరిగిరి వెంకటరావు , పలువులు కౌన్సిలర్లు , ప్రజాప్రతినిధులు నాయకులు, మున్సిపల్, సచివాలయ సిబ్బంది, తదితరులు ఉన్నారు.

## మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్యను మర్యాదపూర్వ కంగా కలిసిన మాగంటి అబ్బాయి



నందిగామ జులై 15 ప్రజాపాలన ప్రతినిధి ఇటీవల కా లంలో వైసీపి పార్టీకి రాజీనామా చేసిన మాగంటి అ బ్బాయి,సొసైటీ ప్రెసిడెంట్ గాంధీ, గ్రామ వైసీపి పార్టీ కన్వీనర్ కర్ల వెంకటేశ్వరరావు, వాలంటీర్ పూర్ణ వారి అనుచరగణంతో మాజీ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్యని వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి త్వరలో తెలుగుదేశం పార్టీలో చేరికపై చర్చించా రు. ఈకార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అ ధ్యక్షుడు కోగంటి బాబు, నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షుడు మాగంటి నరసింహారావు (బాబు),మాజీ సొసైటీ అధ్యక్షులు మాగంటి చిన్న పుల్లారావు ,వీరభ ద్రయ్య, తదితరులు పాల్గొన్నారు



జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన

సంపాదకీయం

ఆదివారం 16, జులై 2023

# ఓటు మనదే, సీటూ మనదే!

బీసీ కులాలకు రాజ్యాధికారంలో సరైన భాగస్వామ్యం లేదు. లక్ష రూపాయలతో బీసీ ఓట్లను పొందాలనుకోవడం అత్యాశే అవుతుంది. గొర్లు, బర్లు, చేపలు పెంచడమే కాదు, పరిపాలన కూడా చేయగలము. విద్య,ఉద్యోగాల్లో అగ్రకులాలతో సహా అన్ని కులాలకు రిజర్వేషన్లు ఉన్నాయి. అలాగే అన్ని కులాలకు కూడా వారి జనాభా ప్రతిపాదికన రాజకీయ రిజర్వేషన్లు చేస్తే బాగుంటుంది కదా? కొన్ని కులాలకు రాజకీయ రిజర్వేషన్లు ఉన్నాయి. అగ్రకులాల వారికి రాజకీయ పార్టీలు ఉన్నాయి. ఈ దేశాన్ని శాసించే అధికారం తమ సొంత ఆస్తిగా భావిస్తున్నారు. కానీ ఓబీసీలకు మాత్రం రాజకీయ రిజర్వేషన్లు లేవు. ఇంత అన్యాయానికి గురవుతున్న మెజార్టీ వర్గాలైన బీసీలు ఏం ఆలోచిస్తున్నారు, ఏం రాజకీయాలు చేస్తున్నారు? దేశ జనాభాలో అత్యధిక జనాభా ఓబీసీలేనని, వారి జనాభాకు అనుగుణంగా చట్టసభల్లో వారికి రాజకీయ రిజర్వేషన్లు ఇవ్వాలని అన్ని పార్టీల నాయకులు ఏసీ గదుల్లో, సభల్లో ఊకదంపుడు ఉపన్యాసాలు ఇస్తారు. అంతే తప్ప అసెంబ్లీలో, పార్లమెంటులో బిల్లు పెట్టి కచ్చితంగా చట్టాలు చేయమని మాత్రం చెప్పరు. ఎమ్మెల్యే, ఎంపీ సీట్ల కేటాయింపుల్లో ఓబీసీ జనాభా ప్రకారం సీట్లు ఇవ్వడం లేదు. మైనార్టీగా ఉన్న అగ్రకులాల వారికి అత్యధికంగా సీట్లు కేటాయిస్తున్నారు. దేశంలో, రాష్ట్రంలో అగ్రకులాల అధిపత్యంలో ఉన్న పార్టీలు టికెట్ ఇస్తే గాని బీసీలు పోటీ చేయలేని పరిస్థితి ఏర్పడింది. అదీ ఎంతో పోరాడితే కొన్ని సీట్లు మాత్రమే దక్కుతాయి. ఇచ్చిన సీట్లలో మళ్లీ అగ్రకులాల నాయకులతో స్వతంత్ర అభ్యర్థులుగా పోటీ చేయించి బీసీలను ఓడిస్తున్నారు. అగ్రకులాల పార్టీలను సీట్లు అడిగే క్రమంలో కూడా బీసీలు బానిసత్వాన్ని ప్రదర్శిస్తున్నారు. గట్టిగా ప్రశ్నిస్తే రాజకీయ భవిష్యత్తు ఉండదని, రాజకీయాల నుంచి తమని సమాధి చేస్తారని భయపడుతూ రాజకీయాలు చేస్తున్నారు. బీసీలకు ఈ పరిస్థితి అన్ని రాజకీయ పార్టీల దగ్గరా ఉంటుంది. జాతీయ పార్టీలు ఇప్పటివరకు ఓబీసీలకు వారి జనాభా ప్రకారం కాకున్నా సరైన ప్రాతినిధ్యం సీట్ల కేటాయింపులో పాటించకపోవడం అవమానకరం. జాతీయస్థాయిలో కాంగ్రెస్, బిజెపి ప్రధాన పార్టీలు. ఓబీసీలకు రిజర్వేషన్లు కేటాయించే సమయంలో వ్యతిరేకించినది ఈ పార్టీలే కానీ కాంగ్రెస్‌లో వాక్ స్వాతంత్రం, ప్రజాస్వామ్యం ఎక్కువ కాబట్టి ఆ పార్టీకి చెందిన బీపీ మండల్ కృషి వల్లనే బీసీ రిజర్వేషన్లు సాధ్యమైనాయి. ఈ రిజర్వేషన్లను వ్యతిరేకిస్తూ దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున కమండల్ ఉద్యమం చేసిన బిజెపి ఇప్పుడు ఓబీసీల జన గణన ఎలా చేస్తుంది? వారికి చట్టసభలలో రాజకీయ రిజర్వేషన్లు ఇవ్వడానికి ఆర్ఎస్ఎస్ ఒప్పుకుంటుందా? ఐదు రోజుల్లో ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ వచ్చినంత సులభంగా కాదు ఇది. ఒకవేళ ఇవ్వాలనుకుంటే ఈ తొమ్మిదేళ్ల పరిపాలన కాలంలో బిజెపి ఎప్పుడో ఇచ్చేది. అన్ని వర్గాలకు సీట్లు కేటాయించడంలో ముందున్న కాంగ్రెస్ పార్టీ జాతీయ స్థాయిలో, రాష్ట్ర స్థాయిలో జనాభాకు తగ్గ సీట్లు ఇవ్వడంలో ఓబీసీలను అవమానిస్తూనే ఉంది. తెలంగాణలోని అన్ని పార్టీలు అగ్రకులాల వారికే ప్రతిసారి అత్యధిక సీట్లు కేటాయిస్తున్నాయి. బీసీలకు కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన డిక్లరేషన్లో సరైన ప్రాతినిధ్యం కల్పిస్తామని పేర్కొన్నది కానీ తెలంగాణలో ఏ జిల్లాలో చూసినా అన్ని స్థానాల్లో అగ్రకులాల ఆధిపత్యమే కనిపిస్తుంది. చాలా నియోజకవర్గాలు దశాబ్దాలుగా అగ్రకుల ఆధిపత్యంలోనే ఉన్నాయి. మరికొన్ని నియోజకవర్గాల్లో స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి ఇప్పటివరకు వారి ఆధిపత్యంలో ఏ మార్పురాలేదు. అక్కడ ఇతర కులాలు పోటీకి సాహసించడం లేదు. మరి బీసీలకు వారి జనాభాకు అనుగుణంగా కాకున్నా, కాంగ్రెస్ పార్టీ తన డిక్లరేషన్‌కు అనుగుణంగా సీట్లు ఇచ్చే అవకాశాలు ఎక్కడైనా ఉన్నాయా? ప్రాంతీయ పార్టీలు కూడా బీసీలకు సరైన ప్రాతినిధ్యం కల్పించడం లేదు. కేవలం కార్పొరేషన్లకే బీసీలను పరిమితం చేస్తున్నాయి. ఉద్యమాలు, బలిదానాలు, జైలు నిర్బంధాలు బీసీలవి. ఎన్నికల్లో ఆయా పార్టీలకు ఎండనక వాననక ఎంతో శ్రమతో పార్టీ బలోపేతానికి పునాదులు వేసేది, పార్టీల విధి విధానాల గురించి విస్తృతంగా ప్రచారం చేసేది, పార్టీల కోసం తన్నుక చచ్చేది ఈ వెనుకబడిన వర్గాలే. కింది స్థాయిలో ఇంత చేసిన వారిపై ఆధిపత్యం చెలాయిస్తూ పరిపాలన చేసేది మాత్రం అగ్రకులాల వారే. ఇది కాదనలేని వాస్తవం. వచ్చే ఎన్నికల్లో బీసీల పాత్ర కీలకంగా ఉండబోతున్నది. బీసీలకు సరైన అవకాశాలు ఇవ్వకపోతే అన్ని రాజకీయ పార్టీలు నష్టపోవాల్సి వస్తుంది. రాజ్యాధికారంలో 50 శాతం భాగస్వామ్యం ఉండే విధంగా బీసీల పోరాటాలు ఉండాలని బీసీ సమాజం కోరుకుంటుంది. జాతీయ, ప్రాంతీయ పార్టీలు తరచుగా పార్టీలు మారే వారిపైనే ఎక్కువ దృష్టి కేంద్రీకరిస్తూ స్థానికంగా బలపడిన బీసీ నాయకులను విస్మరిస్తూ, అగ్రకులాలవారి చేరికతోనే పార్టీ బలపడుతుందని అనుకుంటున్నాయి. కానీ స్థానికంగా బలపడిన నాయకత్వాన్ని, పార్టీని అంటిపెట్టుకొని ఉండే కార్యకర్తల మనోభావాలను అవి విస్మరిస్తున్నాయి. అందుకే అవినీతిపరులు అడ్డదారుల్లో అవకాశాలను అందిపుచ్చుకుంటున్నారు. ఏది ఏమైనా బీసీ కులాలకు రాజ్యాధికారంలో సరైన భాగస్వామ్యం లేదు. లక్ష రూపాయలతో బీసీ ఓట్లను పొందాలనుకోవడం అత్యాశే అవుతుంది. గొర్లు, బర్లు, చేపలు పెంచడమే కాదు, పరిపాలన కూడా చేయగలము. ఇప్పుడు బీసీ సమాజానికి అన్ని పార్టీలు కూడా ఏదో చేస్తామనే భ్రమ కల్పిస్తున్నాయి. అదేదో మొత్తం సీట్లలో సగం, రాజ్యాధికారంలో 50శాతం వాటా ఇవ్వండి.

# తొమ్మిదేళ్ల పాలనలో దళిత బహుజనులు అధోగతి పాలయ్యారు

**డా. ముచ్చుకోట సురేష్ బాబు, అధ్యక్షులు, ప్రజాసైన్స్ వేదిక**

చాయ్‌వాలాని గెలిపించిన భారత దేశ ప్రజలు బలహీన వర్గాల ప్రతినిధిగా మోదీ ప్రజలను ఆకట్టుకుంటాడని ఆశించారు. యువతరంలో ఆశని రేకెత్తించే అనర్గళమైన ఉపన్యాసాలు, వాగ్దానాలు నీటి మూటలు ఆకట్టుకున్న మోడీ ప్రజల ఓట్లను కొల్లగొట్టారు కానీ ఆచరణలో ఆయా వర్గాల ఆకాంక్షలను నెరవేర్చేందుకు అర క్షణమైనా ఆలోచించిన దాఖలాలు లేవు. పర్యవసానంగా దేశం అల్లకల్లోలంగా మారింది. తొమ్మిదేళ్లు పూర్తి చేసుకున్న మోదీ పాలనలో ప్రజలాశించిన దేమిటి? వారికి లభించిన దేమిటో తరచి చూసుకోవాలి. ముఖ్యంగా సమాజంలో అట్టడుగున ఉన్న బీసీ, ఎస్సీ, ఎస్టీ అభివృద్ధి కానీ, వారి సంక్షేమం, విద్యపై దృష్టి కానీ మోడీ ప్రభుత్వం ఎజెండా లో కనిపించడం లేదు. పైగా భారతదేశంలో షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల ఉనికినే ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలు కలిస్తే ఈ దేశ జనాభాలో దాదాపు ఎనభై ఐదు శాతం. రాజ్యాంగబద్ధంగా ఈ వర్గాలకు కల్పించిన హక్కులు, రాయితీలను నిర్లక్ష్యం చేసిన ఏ పాలకులూ సుదీర్ఘకాలం కొనసాగలేకపోయారు. గత తొమ్మిదేళ్లుగా ఈ వర్గాల ప్రజలకేం జరిగిందనే విషయం దేశమే కాదు ప్రపంచం యావత్తు దృష్టి సారించింది. కానీ ఈ వర్గాలకు ఈ తొమ్మిదేళ్లు జరిగిన నష్టం గతంలో ఎప్పుడూ జరగలేదన్నది స్పష్టం.గత డెబ్భై సంవత్సరాలుగా ప్రతి సంవత్సరం 'ఎకనామిక్' రివ్యూలో ఎస్సీ, ఎస్టీ, ఇతర వెనుకబడిన తరగతుల స్థితి గతులు, వారికి అందిస్తున్న పథకాలు అంతేకాకుండా, ఆ వర్గాలు సాధించిన ప్రగతి చోటుచేసుకుంటుంది. అయితే మోదీ నాయకత్వంలోని ప్రభుత్వం ఎకనామిక్ రివ్యూ నుంచి ఈ సామాజిక వర్గాలకు సంబంధించిన అంశాలను తొలగించింది. ఎస్సీ, ఎస్టీలకు సంబంధించిన ఉనికిని కూడా ప్రభుత్వం గుర్తించేందుకు సిద్ధంగా లేదని దీనర్థం. అయితే ఈ వర్గాల పట్ల వివక్ష ఆచరణలో కూడా కనిపిస్తున్నది. కేంద్ర బడ్జెట్‌లలో ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ కోసం నిధుల కేటాయింపులు గణనీయంగా తగ్గాయి. ఈ కేటాయింపుల్లో అంకెల్లోనే కోట్ల రూపాయలు ఉంటాయి. ఆచరణలో అవి ఏ మాత్రం ప్రయోజనాన్ని చేకూర్చలేవు. అందుకుగాను ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్‌ను సమర్థవంతంగా అమలు చేయడానికి చట్టబద్ధత కావాలని డిమాండ్ దేశవ్యాప్తంగా వినిపిస్తున్నది. వీటినేమాత్రం పట్టించుకోని ప్రభుత్వం 'నీతి ఆయోగ్' రూపంలో ఊహించని దాడికి పాల్పడుతోంది. గతంలో ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధుల వినియోగాన్ని, అమలు చేసే పథకాలు 'ప్రణాళికా సంఘం' పర్యవేక్షించేది. అయితే, కేంద్ర ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీల పట్ల చూపుతున్న వివక్షను గమనించిన నీతి ఆయోగ్.. ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ అమలును పర్యవేక్షించే బాధ్యతను తాము తీసుకోవడం లేదని ప్రకటించింది. దీనితో ఎస్సీ, ఎస్టీల ఆర్థికాభివృద్ధి పట్ల మోదీ ప్రభుత్వం చూపుతున్న నిర్లక్ష్యం పరాకాష్టకు చేరింది. ఒకవైపు దళితులను, ఆదివాసీలను వివక్షకు, నిర్లక్ష్యానికి గురిచేస్తూ, మరోవైపు తెగల మధ్య తగువులు పెట్టి రావణకాష్టం చేస్తున్నారు. ఈ తొమ్మిదేళ్ళలో ఒక్కటంటే, ఒక్కటి కూడా పనికి వచ్చే పథకం లేదు. కనీసం ఈ తొమ్మిదేళ్లు పూర్తయిన సందర్భంగానైనా గత పాలనను సమీక్షించుకుని, దళితులు, ఆదివాసీల పట్ల తమ వివక్షాపూరిత మైన వైఖరిని పునఃసమీక్షించుకోకపోతే మోదీ ప్రభుత్వానికి తిప్పలు తప్పవు. ప్రజలంతా వారి కుల లెక్కలు తీయాలని కోరుతున్న కేంద్ర ప్రభుత్వం పట్టించుకోకుండా బీసీ వ్యతిరేక చర్యలకు పాల్పడుతున్నది. రూపాయి ఖర్చు లేకుండా కుల గణన చేసే అవకాశం ఉన్నా ఎందుకు చేయడం లేదో ప్రజలకు సమాధానం చెప్పాలి. బీసీ జనాభా లెక్కలు బయటకొస్తేనే దోపిడీ చేసేవారికి అడ్డుకట్ట పడుతుంది. అందుకే లెక్కలు బయటకు రాకుండా ఆ వర్గాలను అణచివేసే ప్రయత్నం చేస్తున్నారు. 'అందరూ సమిష్టిగా కేంద్రం మెడలు వంచాలి. మోదీ ప్రభుత్వాన్ని గద్దె దించాలి. బీసీల పోరాటానికి జాతీయ స్థాయిలో అన్ని రాజకీయ పార్టీలు అండగా నిలవాలి. దేశంలో ఓబీసీల్లో 983 కులాలకు ఐదేండ్లుగా ప్రభుత్వపరంగా ఎలాంటి ప్రయోజనాలు అందట్లేదు.ప్రధాని మోదీ నేతృత్వంలో చేతగాని పాలన సాగుతుంది, వ్యవస్థలన్నీ పతనమై పోయాయి, నిరుద్యోగం 8.4 శాతం పెరిగింది. ప్రభుత్వ రంగ సంస్థలు దివాళా తీసేలా చేస్తున్నారు. ఇన్సూరెన్స్, రైల్వే, కమ్యూనికేషన్, చివరికి ఇస్రో, హెచ్ఏఎల్ ప్రైవేటు పరం చేస్తున్నారు. ఆయన ఏదో చేస్తున్నారన్న భ్రమ నుంచి ప్రజలు బయట పడాలి. బీసీల్లోని అన్ని కులాలు ఏకతాటిపైకి వచ్చి రాజకీయంగా బలపడాలి. దేశ జనాభాలో 54% బీసీలే ఉన్నప్పటికీ రాజకీయాల్లో మాత్రం రిజర్వేషన్లు ఇవ్వకపోవడం బాధాకరం. కులాల లెక్కలు తీయకపోతే బీజేపీ గద్దె దిగి పోవాల్సిందే. ఇప్పటివరకు వారి వాటాతో పాటు బీసీలకు వచ్చే వాటా కూడా అనుభవిస్తున్నారు. కులం పేరుతో వివక్షకు గురైన వర్గాల వారికి సమ ప్రాతినిధ్యం దక్కించడం కోసమే రిజర్వేషన్ల వ్యవస్థ" అని,రాజ్యాంగంలోని ఆర్టికల్ 15(4) %ఽ% 16(4) లో స్పష్టంగా పేర్కొనబడింది. ఆర్థిక ప్రాతిపదికన ఇవ్వాల్సినవి సంక్షేమ పథకాలు మాత్రమేనని, ఆర్థిక ప్రాతిపదికన రిజర్వేషన్లు ఈబీసీ వర్గాలకు ఎక్కడ నుండి వచ్చింది. రిజర్వేషన్ కు ప్రాతిపదిక కులం (సామాజిక వెనుకబాటు) మాత్రమే, కేంద్రంలో బీజేపీ ఉన్నప్పటి నుంచి అంతా తారుమారు అవుతుంది. మండల్ కమిషన్ రిపోర్ట్ ప్రకారం ఓబీసీ ల జనాభా 54% , అగ్రకులాల జనాభా ఎంత అనేది తెలియకుండా వారికి 10 శాతం రిజర్వేషన్లా? అసలు ఏ లెక్కల ప్రకారం 10% కేటాయించారు అనే దానిపై చర్చ జరిగినట్లు లేదు. తీర్పు వెలువరించే ముందు ఓసి ల జనాభాను సుప్రీం శాస్త్రీయ లెక్కలు లేవు పరిగణనలోకి తీసుకున్నట్లు లేదు. రిజర్వేషన్లు 50% దాటొచ్చు అన్న సుప్రీం తీర్పు వెనుకబడిన తరగతులు అనుకూలంగా మలచుకుని జనాభా దామాషా ప్రకారం బీసీలకు 54%రిజర్వేషన్ల కోసం పోరాడాలి . సమగ్రంగా, శాస్త్రీయంగా అన్ని కులాల లెక్కలు తీయాలి, వేరే అంశాలు పక్కన పెట్టి జనాభా దామాషా ప్రకారం ప్రాతినిధ్యం కల్పించాలి. మండల్ మహనీయుడు మనకు మార్గదర్శి, ఇదే అంశంపై దేశవ్యాప్త చర్చ జరగాలి. రిజర్వేషన్లు 50% దాటొచ్చు అన్న సుప్రీం తీర్పు ప్రకారం బీసీలకు 54% రిజర్వేషన్లు అమలు చేయాలి లేదా సమగ్రమైన,శాస్త్రీయమైన కులగణన ద్వారా జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కేటాయించాలి. 1931 జనాభా లెక్కల ప్రకారం ఓబీసీ ల జనాభా 54% గా మండల్ కమిషన్ పేర్కొంది, ఇప్పుడు ఆ శాతం మరింత పెరిగింది, ఎందుకంటే 1931 తర్వాత దేశవ్యాప్తంగా చాలా కులాలు ఓబీసీ జాబితాలో చేర్చారు. దళిత క్రిస్టియన్లు ఇప్పుడు అప్పటికంటే ఎక్కువయ్యారు, వారు కూడా ఓబీసీ కోటాలో వస్తారు, ఇప్పుడు లెక్కలు తీస్తే ఓబీసీ జనాభా 60 శాతం దాటొచ్చు, దానికనుగుణంగా అన్ని రంగాల్లో ప్రాతినిధ్యం పెరగాలి. చారిత్రాత్మకమైన తప్పిదాలకు మనము అవకాశం ఇవ్వొద్దు, మన భవిష్యత్తు తరాలు మనల్ని నిందించకూడదు, ఓబీసీ ల దీర్ఘకాలిక ప్రయోజనాలు సాధన కోసం సాధించేవరకు పోరాడాలి. దేశవ్యాప్తంగా పేదలు, మధ్యతరగతి ప్రజలు అర్ధాకలితో అలమటిస్తుంటే అదానీకి రోజుకు వెయ్యి కోట్ల ఆదాయం వస్తున్నట్లు ఇటీవల ప్రసార మాధ్యమాల్లో వచ్చింది. ఈ ఆర్థిక దోపిడీని అరికట్టడంతో పాటు దేశంలోని బీసీలకు న్యాయం జరిగేంతవరకు అందరితో కలిసి ఉద్యమించాలి. కేంద్రమంత్రి రాజ్‌నాథ్‌సింగ్ 2018 ఎన్నికల సమయంలో బీసీ కుల గణన చేపడుతామని, రిజర్వేషన్లు పెంచుతామని హామీ ఇచ్చారు. ఇప్పటికీ అమలు చేయలేదు. విద్య, ఉద్యోగ తదితర రంగాల్లో బీసీలకు న్యాయం జరగడం లేదు. సుప్రీంకోర్టులో దాఖలు చేసిన అఫిడవిట్‌లో, కుల గణన (షెడ్యూల్డ్ కులాలు మరియు షెడ్యూల్డ్ తెగలకు మినహా) సామాజిక-ఆర్థిక కుల గణన నిర్వహించడం లేదని కేంద్ర ప్రభుత్వం తేల్చిచెప్పింది. సంప్రదాయబద్ధంగా అసాధ్యమైనది, పరిపాలన పరంగా కష్టం మరియు గజిబిజిగా ఉంది. 2021 జనాభా గణన సమయంలో గ్రామీణ భారతదేశంలోని వెనుకబడిన తరగతి పౌరుల డేటాను సేకరించేందుకు కేంద్ర ప్రభుత్వానికి ఆదేశాలు ఇవ్వాలని కోరుతూ మహారాష్ట్ర ప్రభుత్వం దాఖలు చేసిన రిట్ పిటిషన్‌పై అఫిడవిట్ ప్రతిస్పందనగా ఉంది. కుల గణనను నిర్వహించడం "విధాన నిర్ణయం" కాబట్టి న్యాయవ్యవస్థ ప్రభుత్వ విధానంలో జోక్యం చేసుకోదు కాబట్టి కుల గణన చేయమని ప్రభుత్వాన్ని ఆదేశించలేమని అది వాదిస్తుంది. చివరగా, కుల గణనను ప్రయత్నించడం ఆచరణాత్మకంగా లేదా పరిపాలనాపరంగా ఎందుకు సాధ్యం కాదనే దానిపై ఇది వివరిస్తుంది. కేంద్ర ప్రభుత్వం ఓబీసీ లపై చులకన భావం, తప్పించుకొనే విధానం అవలంబిస్తే వచ్చే ఎన్నికల్లో ఓటు వేయబోమని ఓబీసీలు సమిష్టిగా నిర్ణయం తీసుకోవాలి. అన్ని రంగాలను ప్రైవేటీకరిస్తున్న కేంద్రం చివరకు రక్షణ రంగాన్ని కూడా ప్రైవేటీకరణ చేయాలనుకోవడం సిగ్గుచేటు. మొత్తం ప్రైవేటీకరణ చేయడం ద్వారా రిజర్వేషన్లు కూడా పూర్తిగా ఎత్తివేయాలన్న ఆలోచనతో బీజేపీ సర్కారు ఉన్నది. వెంటనే కుల గణన చేపట్టి, పార్లమెంట్‌లో బిల్లు పెట్టి బీసీలకు చట్టసభల్లో 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలి. కేంద్రంలో ప్రత్యేక బీసీ మంత్రిత్వశాఖను ఏర్పాటుచేసి బీసీ సబ్‌ప్లాన్ కూడా అమలు చేయాలి.

# వరదలు చెప్పే పాఠం !

మన దేశంలో ఇప్పుడు ఓ విచిత్రమైన వాతావరణం నెలకొని ఉంది. దక్షిణాది, కొన్ని ఇతర రాష్ట్రాలూ వర్షాభావంతో సతమతమవుతుంటే– ఉత్తరాది రాష్ట్రాలు కొన్ని రికార్డు స్థాయి వర్షాలూ వరదలతో విలవిల్లాడుతున్నాయి. వారం రోజుల వ్యవధిలో లక్షల కోట్ల ఆస్తి నష్టంతో గజగజ వణుకుతున్నాయి. హిమాచల్ ప్రదేశ్, పంజాబ్, హర్యానా, ఢిల్లీ, ఉత్తరాఖండ్, ఉత్తర ప్రదేశ్, జమ్మూ కాశ్మీర్, రాజస్థాన్ భారీ వర్షాలతో అతలాకుతలమయ్యాయి. జనజీవనం స్తంభించిపోయింది. 120 మందికి పైగా ప్రాణాలు కోల్పోయారు. జమ్మూ కాశ్మీర్లో నిర్మాణంలో వున్న ఒక టన్నెల్ కూలిపోయి, పదుల సంఖ్యలో కార్మికులు అందులో చిక్కుకుని చనిపోయారు. కొండ చరియలు విరిగిపడి, కొన్నిచోట్ల వంతెనలు కొట్టుకుపోయి, వాహనాలు ఎక్కడికక్కడ ఆగిపోయాయి. దాదాపు వెయ్యి రైళ్లు రద్దయి, ప్రయాణాలు ఆగిపోయాయి. 45 ఏళ్ల తరువాత యమునా నదిలో తీవ్రస్థాయిలో వరద పోటెత్తింది. ఢిల్లీలోని అనేక జనావాసాలను ముంచెత్తింది. ఢిల్లీ ముఖ్యమంత్రి నివాసం సైతం వరద తాకిడికి గురైంది. విద్యుత్ సరఫరా నిలిచిపోయి, వీధుల్లోకి, ఆవాసాల్లోకి వరద నీరు చొచ్చుకు వచ్చి, రవాణా సదుపాయాలు స్తంభించిపోయి, నిత్యావసర సరుకులు అందకుండా పోయి...వరద ప్రాంతాల్లోని ప్రజలు పడుతున్న బాధలు వర్ణనాతీతం. 2013 ఉత్తరాఖండ్ ఆకస్మిక వరదలు తరువాత ప్రతి ఏటా ఏదొక చోట ఇలాంటి ప్రకృతి వైపరీత్యాల తీవ్రతను చూస్తూనే ఉన్నాం. చెన్నరు, బెంగళూరు, ముంబయి వంటి మహా నగరాలు వరదల్లో చిక్కుకుపోవడం, కార్లు, బస్సులు వంటి వాహనాలు కాగితపు పడవల్లా కొట్టుకుపోవడం చూశాం. ఇలా వరస వైపరీత్యాలు జరుగుతున్నప్పుడు అప్పటికప్పుడు హడావిడి చేయడంగా కాక, శాశ్వత పరిష్కారాలను కనుక్కోవాల్సి ఉంటుంది. ఈ పరిస్థితులకు మూలమేమిటో శాస్త్రీయంగా పరిశీలించటంబీ ఆధునిక విజ్ఞానాన్ని, సాధారణ వివేకాన్ని ఉపయోగించటం చాలా అవసరం. కానీ, వర్షాల కోసం యజ్ఞాలు చేసి, వరదలకు దేవతల శాపాలే కారణమని ప్రవచించే పార్టీల, నాయకుల ఏలుబడిలో ఉన్నాం మనం. నదుల వ్యవస్థకు సంబంధించి ఒక సమగ్రమైన ప్రణాళిక కానీ, కట్టుదిట్టమైన కార్యాచరణ కానీ కేంద్ర ప్రభుత్వం వద్ద లేదు. సరళీకరణ విధానాలు ప్రారంభమయ్యాక దేశంలో ప్రకృతి వనరులు కార్పొరేట్ల వ్యాపార చెరలోకి వెళ్లిపోయాయి. అభివృద్ధి పేరిట విచ్చలవిడిగా, విధ్వంసకరంగా చేపడుతున్న చర్యలు వాతావరణ సమతుల్యాన్ని విపరీతంగా దెబ్బతీస్తున్నాయని శాస్త్రజ్ఞులు ఎప్పటినుంచో చెబుతున్నారు. నివారణా మార్గాలను, పరిష్కార సూత్రాలను అనేక నివేదికల్లో వల్లె వేస్తూనే ఉన్నారు. కానీ, పాలకులు పట్టించుకున్నది ఎక్కడీ రియల్ ఎస్టేటు వ్యాపారం విస్తరించి, పట్టణాలు, నగరాల్లోని నీటి ప్రవాహ మార్గాలు పెద్దఎత్తున ఆక్రమణకు గురయ్యాయి. వాగులూ వంకలను, చెరువులను స్వార్థంతో కప్పేసి, నివాస నిలయాలుగా మార్చేస్తున్నారు. నదీ పరివాహక ప్రాంతాల్లోనూ చెట్ల నరికివేత విపరీతంగా సాగి, నివాసాలు వెలుస్తున్నాయి. అభివృద్ధి చెందిన, చెందుతున్న దేశాలు విడుదల చేస్తున్న కర్బన ఉద్గారాల కాలుష్యం పర్యావరణానికి తీరని హాని కలిగిస్తూనే ఉంది. వీటన్నిటి పర్యవసానంగా హిమాలయాల్లో బగిని వంటి మంచు ప్రాంతాలు కరగటం, ప్రకృతి అదుపు తప్పి అతివృష్టిగానో, అనావృష్టిగానో విరుచుకుపడడం మామూలై పోయింది ! ఈ విపత్కర పరిస్థితి నుంచి ప్రజలు బయటపడటానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో పనిచేయాలి. ఢిల్లీ నగరంలోనే పీఠం వేసిన కేంద్ర పాలక వ్యవస్థ ముఖ్యమంత్రి కేజ్రీవాల్ స్వయంగా కోరినప్పటికీ సహాయక చర్యల్లోకి దిగలేదు. విపత్తు సమయాల్లోనూ వికృత రాజకీయాలకు పాల్పడ్డం ప్రజాస్వామిక చర్య అనిపించుకోదు. దేశ ప్రధాని, ఆయా రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ఇతర ప్రజాప్రతినిధులు, అధికార యంత్రాంగం యావత్తూ కదలి, వరద బాధితులకు భరోసా ఇవ్వాలి. తిండి, నీరు, నివాస యోగ్యత కల్పించి, అన్ని విధాలా ఆదుకోవాలి. తరువాత శాశ్వత ప్రాతిపదికన అవసరమైన చోట చిన్న చిన్న రిజర్వాయర్లు నిర్మించటం, కొండవాలు ప్రాంతాల్లో రక్షణ గోడల ఏర్పాటు, ప్రవాహ మార్గాల్లో ఆక్రమణలను అరికట్టటం వంటి చర్యలు తీసుకోవాలి. ఆధునిక శాస్త్ర సాంకేతిక విజ్ఞానాన్ని, వ్యవస్థలను బలోపేతం చేయాలి. వాటి సమన్వయంతో, శాస్త్రీయమైన ఆచరణతో మాత్రమే వరదలు వంటి ప్రకృతి వైపరీత్యాల నుంచి మనల్ని మనం రక్షించుకోగలం.

# తక్కువ రేట్లకే బియ్యం, కందిపప్పు విక్రయాలు

## జాయింట్ కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్





మచిలీపట్నం కలెక్టరేట్ జూలై 15 ప్రజాపాలన :నిత్యావసరాల ధరలను సామాన్యులకు అందుబాటులో ఉంచేందుకు రాష్ట్ర ప్రభుత్వం పటిష్ట చర్యలు చేపడుతోందని, కార్పొరేట్ సామాజిక బాధ్యత (సీఎస్ఆర్)లో భాగంగా మిల్లర్లు, టోకు వ్యాపారులను ఇందులో భాగస్వాములను చేస్తోందని కృష్ణాజిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ అపరాత సింగ్ తెలిపారు. శనివారం ఆమె మచిలీపట్నం రైతు బజార్లో రాష్ట్ర పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో బియ్యం, కందిపప్పు ప్రత్యేక అమ్మకపు కౌంటర్ ను ప్రారంభించారు. సామాజిక బాధ్యతలో భాగంగా బియ్యం, కందిపప్పును మార్కెట్ ధర కంటే తక్కువకు మార్కెట్ ధరల కంటే 15–20 శాతం తక్కువ రేట్లకే బియ్యం, కందిపప్పును వినియోగ దారులకు అందించనున్నారు. శనివారం నుంచి తక్కువ ధరకు బీపీటీ, సూపర్ ఫైన్, ఫైన్ వెరైటీ బియ్యం విక్రయాలను ప్రారంభిస్తోందని జాయింట్ కలెక్టర్ తెలిపారు. కృష్ణాజిల్లాలో 8 రైతు బజార్లలో ఈ కౌంటర్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. హోల్సేల్ డీలర్ ఆర్గనైజేషన్ రైతు ప్రత్యేక విక్రయ కేంద్రాన్ని ప్రారంభించారని, రైస్ మిల్లర్లు చాంబర్ ఆఫ్ కామర్స్, హోల్ సేల్ డీలర్ ఆర్గనైజేషన్ సభ్యులకు ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ ధన్యవాదాలు తెలిపారు. ఒక వ్యక్తికి గరిష్టంగా ఒక కేజీ కందిపప్పు, 10 కేజీల ఫైన్ వెరైటీ బియ్యాన్ని అందిస్తారని ఆమె పేర్కొన్నారు. బియ్యం సాధారణ రకం వెలుపల మార్కెట్లో కిలో 38 రూపాయల ధర ఉంటే, రైతు బజార్లో అవేరకం బియ్యం కిలో 32 రూపాయలకు, అలాగే బయట మార్కెట్లో బిపిటి రకం బియ్యం కిలో 52 రూపాయలు ఉంటే రైతు బజార్లో అదే రకం బియ్యం కిలో 46 రూపాయలకు అమ్ముతారని, అదేవిధంగా స్వర్ణ మసూరి బియ్యం బయట మార్కెట్లో కిలో 55 రూపాయల ధర ఉంటే, అదే రకం బియ్యం రైతు బజారులో కిలో 48 రూపాయల ధరకు విక్రయిస్తున్నట్లు, అదే మాదిరిగా కిలో కందిపప్పు బయట మార్కెట్లో 150 రూపాయలు ధర ఉంటే, రైతు బజార్లో మంచి నాణ్యత గల కందిపప్పు కిలో 135 రూపాయలకు వినియోగదారులకు అందిస్తున్నట్లు జాయింట్ కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్ తెలిపారు. అనంతరం ఆమె పలువురు వినియోగదారులకు బియ్యం కందిపప్పు తదితర సరుకుల ప్యాకెట్లను అందజేశారు.

**కృష్ణాజిల్లాలో వారానికి రెండుసార్లు తడవకు 10 టన్నుల టమాట విక్రయాలు**

అనంతరం జాయింట్ కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్ మచిలీపట్నం రైతు బజార్ ను సందర్శించారు. కొన్ని దుకాణాల ముందు ఆగి వివిధ కూరగాయల ధరలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ, ప్రతి శనివారం, మంగళవారం కృష్ణా జిల్లాలో తడవకు 10 టన్నుల టమాట సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. కంకిపాడు నుంచి ప్రారంభమై గన్నవరం, ఉయ్యూరు, పామర్రు, గుడివాడ, కూచిపూడి, చల్లపల్లి, పెడన, మచిలీపట్నం రైతు బజార్, రాజుపేట లో ఉన్న మచిలీపట్నం రైతు బజార్ – 2 టమాటాను సరఫరా చేస్తున్నామని జాయింట్ కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్ తెలిపారు. డిమాండ్ ను దృష్టిలో ఉంచుకొని మచిలీపట్నం రైతు బజార్ కు శనివారం, మంగళవారం రోజున 3 టన్నుల టమాట సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. అలాగే మచిలీపట్నం రైతు బజార్ 2 ( రాజుపేట ) 10 ట్రేలు పంపించినట్లు ఆమె చెప్పారు. ధరల నియంత్రణ కొరకు కమిటీని వేయడం జరిగిందని, ఈ కమిటీ విక్రయ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసి, ఎవరైనా అధిక ధరలకు సరుకులను విక్రయిస్తున్నట్లు రుజువైతే తీవ్రమైన చర్యలు తప్పవన్నారు. ప్రజలకు తక్కువ ధరకే నాణ్యమైన బియ్యాన్ని అందించాలనే ప్రభుత్వ సంకల్పానికి ప్రజలు సహకరించాలని జాయింట్ కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల అధికారిణి పార్వతి, మార్కెటింగ్ అసిస్టెంట్ డైరెక్టర్ లింగంపల్లి నిత్యానందం, మచిలీపట్నం తహసిల్దార్ శ్రీవిద్య, రెవెన్యూ ఇన్స్ పెక్టర్ యాకూబ్ పౌర సరఫరాల సంస్థ అధికారులు, స్థానిక రైతు బజార్ ఉద్యోగులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పదవీ బాధ్యతలు చేపట్టిన నూతనంగా నియమితులైన కటకం నాగ కుమారి



పెడన జూలై 15 ప్రజాపాలన:ఇటీవల మంత్రి జోగి రమేష్ ఆశీస్సులతో పెడన పట్టణం మున్సిపల్ చైర్ పర్సన్ గా నియమితులైన కటకం నాగ కుమారి ఈరోజు పెడన పురపాలక సంఘంలోని వారి ఛాంబర్ లో పదవి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా సహచర కౌన్సిలర్లు కటకం నాగ కుమారిని తోడుకొని వెళ్లి వారి కుర్చీలో కూర్చోబెట్టడం జరిగింది. ఈ సందర్భంగా పలువురు కౌన్సిలర్లు మాట్లాడుతూ సామాజిక స్పృహ కలిగి మానవ సంబంధాలను బలపరిచే వ్యక్తిత్వం కలిగిన సీనియర్ కౌన్సిలర్ కటకం ప్రసాద్ సతీమణి కటకం నాగ కుమారి చైర్పర్సన్ గా బాధ్యతలు చేపట్టటం ఎంతో సంతోషం కలుగజేస్తుంది అన్నారు. అంకితభావం కృషి దీక్ష దక్షతలు కఠోర పరిశ్రమ లతో ఒక సామాన్య కుటుంబం నుండి అంచలంచలుగా ఎదిగి సామాజిక స్పృహ సేవా తత్పరత మానవ సంబంధాలు కలిగిన గొప్ప వ్యక్తులు కటకం ప్రసాద్ నాగ కుమారి దంపతులు అని, మున్సిపల్ చైర్ పర్సన్ గా వారు పదవి బాధ్యతలు చేపట్టడం మనందరికీ ఎంతో అదృష్ట దాయకమని అన్నారు. ఈ కార్యక్రమంలో పెడన మున్సిపల్ కౌన్సిలర్లు కో ఆప్షన్ సభ్యులు మరియు అధికారులు పాల్గొన్నారు.

## పౌర సరఫరాల శాఖ ఆదేశాలతో రైస్ అండ్ డాల్ మిల్లర్స్ ఆధ్వర్యంలో బియ్యం, కందిపప్పు పంపిణీ



పల్నాడు జిల్లా .నరసరావుపేట. జూలై 15 (ప్రజా పాలన ప్రతినిధి): ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పౌరసరఫరాల శాఖ వారి ఆదేశాలు మేరకు రైస్ అండ్ డాల్ మిల్లర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఛాంబర్ ఆఫ కామర్స్ వారి సహకారంతో శనివారం నరసరావుపేట పట్టణంలోని బియ్యం మరియు కందిపప్పు ప్రత్యేక కౌంటర్ ను నరసరావుపేట గౌరవ శాసనసభ్యులు డా.గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మరియు ,పల్నాడు జిల్లా జాయింట్ కలెక్టర్ శ్యాంప్రసాద్ పౌరసరఫరాల శాఖ అధికారి పద్మ శ్రీ మరియు రైస్ అండ్ డాల్ మిల్లర్స్ అసోసియేషన్, ఛాంబర్ ఆఫ్ కామర్స్ వారు కలిసి ప్రారంభించారు, ఈ ప్రత్యేక కౌంటర్ నందు నాణ్యత మైన కందిపప్పు మరియు బియ్యం 1%న్స్త్ర% కందిపప్పూ135/–, 1%న్స్త్ర% బియ్యరొ 49/– ధరలకు అమ్మబడును కావున ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాల్సిందిగా విలేకరుల ద్వారా తెలియపరచడమైనది. ఈ కార్యక్రమంలో రైస్ అండ్ డాల్ మిల్లర్స్ అసోసియేషన్ నిర్వాహకులు మరియు ఛాంబర్ ఆఫ్ కామర్స్, పలువురు రిటైల్ మరియు హెూల్సేల్ వ్యాపారవేత్తలు తదితరులు పాల్గొన్నారు.

## చీడ పురుగుల నివారణకు నీమాస్త్రం కషాయం ఉత్తమం



భీమిలి ప్రజాపాలన ప్రతినిధి జూలై 15: ఆనందపురం 15: చీడపురుగుల నివారణకు నీమాస్త్ర కషాయం తయారీపై తర్లువాడ గ్రామంలో రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రకృతి వ్యవసాయంలో భాగంగా తరలివడ గ్రామంలో రైతులకు పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు ఇందులో భాగంగా పంటలకు పురుగుల నివారణ కొరకు 200 లీటర్లు నీమాస్త్రం తయారు చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా యూనిట్ ఎన్ని సార్జి రామారావు మాట్లాడుతూ 200 లీటర్లు నీరు 10 కేజీల వేపాకు ముద్ద 10 లీటర్ల దేశి ఆవు మూత్రం రెండు కేజీల ఆదేశి ఆవు పేడ తీసుకొని 200 లీటర్ల డ్రమ్ములో ఇవన్నీ కలిపి 48 గంటలపాటు నిల్వ ఉంచాలి తరువాత ఈ కషాయాన్ని యధావిధిగా పంటలపై చిన్న చిన్న పురుగులకు రసం పీల్చే పురుగులకు, చిన్న చిన్న గొంగల పురుగులకు పిచికారి చేయాలన్నారు. తయారైన 200 లీటర్ల నీమాస్త్రం నీరు కలపకుండా పిచికారి చేయాలి ఈ కషాయం మూడు నెలల వరకు నిలవ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఇంటర్నల్ కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్స్ పైడి రాజు వెంకటలక్ష్మి గ్రామంలో ఉన్న మహిళా రైతులు పాల్గొన్నారు.

## స్కూల్ బస్ డ్రైవర్ల, ఆటో డ్రైవర్లు లైసెన్స్ లేకుండా వాహనం నడిపితే కఠిన చర్యలు

**కారంపూడి సిఐ దార్ల. జయకుమార్, ఎస్ఐ ఎం. రామాంజనేయులు**





కారంపూడి...జులై14..ప్రజాపాలన.. ప్రతినిధి :ప్రమాదాల నివారణ చర్యలలో భాగంగా కారంపూడి పోలీసుశాఖ ఆధ్వర్యంలో స్థానిక పోలీస్ స్టేషన్ లో స్కూల్ బస్సు డ్రైవర్లు, ఆటో డ్రైవర్ లతో శుక్రవారం కారంపూడి సిఐ దార్ల. జయకుమార్ , ఎస్ఐ ఎం. రామాంజనేయులు ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ఈ సందర్బంగా సిఐ, ఎస్ఐ మాట్లాడుతూ లైసెన్స్ లేకుండా వాహనం నడిపితే కఠిన చర్యలు తప్పవని ప్రైవేటు స్కూల్ బస్సు డ్రైవర్లు ప్రతిఒక్కరూ ఫిటినెస్ సర్టిఫికెట్ వైద్యఆరోగ్యశాఖ ద్వారా పొంది ఉండలాని అలాగే బస్సులలో విద్యార్థినివిద్యార్థులు, చిన్నపిల్లలు ఉంటారు కాబట్టి డ్రైవర్లు తగు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రతిఒక్క బస్సుకు తప్పనిసరిగా డ్రైవర్ తో పాటు క్లీనర్ కూడా ఉండేటట్లు చూసుకోవాలని వారు సూచించారు. స్కూల్ బస్ డ్రైవర్లు, ఆటో డ్రైవర్లు ప్రతిఒక్కరూ లైసెన్స్ కలిగి ఉండాలని వారు సూచించారు. ఒకవేల ఆటో వాళ్ళకు ఎవరికైనా లైసెన్స్ లేకుంటే రవాణా శాఖకు దరఖాస్తు చేసుకొని లైసెన్స్ పొందవచ్చని వారు వివరించారు. అంతేకాకుండా సిట్టింగ్ విషయంలో పరిమితిని మించి ప్రయాణికులను ఎక్కించుకోవటం నేరమని అలా ఎవరైనా ఎక్కువమంది ప్రయాణికులను ఎక్కించుకుంటే అటువంటి వారి పై అపరద రుసుము కేసు నమోదు చేయటం జరుగుతుందని వారు అన్నారు. అంతేకాకుండా అతివేగంగా అనర్థకరమని ప్రతి ఒక్క డ్రైవర్ ప్రయాణికులను గమ్యస్థానానికి చేర్చే విషయంలో అతివేగం ప్రదర్శించవద్దని సిఐ, ఎస్ఐ సూచించారు. ఆటో డ్రైవర్లే కాకుండా ద్విచక్ర వాహనదారులు కూడా తప్పనిసరిగా లైసెన్స్ ఉంటేనే వాహనం నడపాలని లైసెన్స్ లేకుంటే కేసు నమోదు చేస్తామని వారు తెలిపారు. తల్లితండ్రులు మైనర్ లకు వాహనాలు ఇవ్వొద్దని మైనర్లు వాహనం నడుపుతూ పట్టుబడితే సంబంధిత తల్లితండ్రుల పై కేసులు నమోదు చేస్తామని వారు తెలిపారు. ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ కు అంతరాయం కలగకుండా పోలీసుశాఖ కు సహకరించాలని ఈ సందర్బంగా సిఐ, ఎస్ఐ కోరారు. ఈ సమావేశంలో స్కూల్ బస్సు డ్రైవర్లు, ఆటో డ్రైవర్లు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## హలో మాదిగ చలో హైదరాబాదులో మాదిగల విశ్వరూపం చూపిస్తాం

**జలదంకి నరసింహారావు మాదిగ ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షులు**



పల్నాడు జిల్లా. నరసరావుపేట .జూలై 15 (ప్రజాపాలన ప్రతినిధి): పల్నాడు జిల్లా ఎంఎస్పి ఎమ్మార్పీఎస్ మరియు అనుబంధ సంఘాల సంయుక్త సమావేశం కు ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షులు జలదంకి నరసింహారావు మాదిగపాల్గొని జిల్లా ఇన్చార్జి బాధ్యతలు స్వీకరించారు. అనంతరం జిల్లా సమావేశంలో మాట్లాడుతూ పల్నాడు జిల్లా అంటే మాదిగల అడ్డ అనే నా మాట నిజం చేస్తూ మంద కృష్ణ మాది ఆధ్వర్యంలో ఆగస్టు రెండవ వారంలో హైదరాబాదులో జరిగే విశ్వరూప మహాసభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. జిల్లాలోని ప్రతి గ్రామం నుండి ప్రతి ఇంటి నుండి మాదిగ మాదిగ ఒప్పుకోలాలు ప్రజలు ఎస్సీ వర్గీకరణ సాధనకై కదలి రావాలని అవసరమైతే ఇంటింటికి తాళం వేసి ప్రతి ఒక్కరూ విశ్వరూప మహాసభకు వచ్చి మాదిగల విశ్వరూపాన్ని ప్రదర్శించి ప్రభుత్వ మెడలను వంచి ఎస్సీ వర్గీకరణ సాధించుకోవాలని అన్నారు. ఎంఎస్పి ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల కార్యకర్తలు నాయకులు విశ్రాంతి తీసుకోకూడదని కార్యకర్తలకు పిలుపునిచ్చారు కేంద్ర ప్రభుత్వం ఇప్పటికైనా కళ్లు తెరిచి ఉషా మెహర కమిషన్ రిపోర్టును అమలుపరచాలని అమలు చేసి వర్గీకరణ బిల్లును పార్లమెంట్లో ప్రవేశపెట్టి వర్గీకరణకు చట్టబద్ధత కల్పించి మాదిగ మాదిగ అభివృద్ధికి తోడ్పడాలని అన్నారు. ఈనెల 19, 20, 21, తేదీలలో జిల్లా పర్యటన ఉంటుందని కార్యకర్తలకు గమనించి సమావేశాలు ఏర్పాటు చేసుకోవాలని కోరారు, ఈ సమావేశంలో పాల్గొన్న ముఖ్య నాయకులు, అద్దంకి బాబు మాదిగ ఎమ్మార్పీఎస్ పల్నాడు జిల్లా కన్వీనర్, మహాజన సోషలిస్ పార్టీ కరీంనగర్, కనుమూరి కోటేశ్వరరావు మాదిగ, మాతంగి సత్య ఆనందం మాదిగ, కంచర్ల జాను బాబు మాదిగ,దేవరకొండ సుశీల మాదిగ, జిల్లా మాదిగ మహిళ అధ్యక్షులు, ముట్లూరి అనసూయమ్మ మాదిగ, జీవన్ కుమార్ మాదిగ, చిరుగురి నాగరాజు మాదిగ ఎమ్మార్పీఎస్ నరసరావుపేట నియోజకవర్గ ఇన్చార్జి కొడవటి అశోక్ మాదిగ , జంగాల శీను మాదిగసంద్రపాటి నాగేశ్వరావు మాదిగ, పరిమి వేణు మాదిగ, నందూరి శీను మాదిగ, మక్కిన పుట్టయ్య మాదిగ,కందుకూరి శ్యామ్ మాదిగ, మల్లపరపు రాజశేఖర్ మాదిగ మీసాల బాబు మాదిగ, దారా చిన్న మల్లయ్య మాదిగ, దాసు మాదిగ, తదితరులు పాల్గొన్నారు

## వైభవంగా వెంకటేశ్వర స్వామి కళ్యాణం



మచిలీపట్నం జూలై 15 ప్రజాపాలన: బచ్చుపేట లోని భూ సమేత వెంకటేశ్వర స్వామి ఆలయంలో వార్షిక పవిత్రోత్సవాలు లో భాగంగా శనివారం స్వామి వారి కళ్యాణం నిర్వహించారు. అమ్మవారికి భక్తులు ఆషాడ సారె ని సమర్పించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని తిలకించారు. ఆలయ కార్య నిర్వహణ అధికారి చక్రధరరావు, చైర్మన్ ముత్తేవి రవికాంత్, డైరెక్టర్లు కార్యక్రమాలను పర్యవేక్షించారు.

## దళిత బహుజన రిసోర్స్ వారి ఆధ్వర్యంలో బడి బయట ఉన్న పిల్లలకు అవుట్ డోర్ ట్రైనింగ్ సెంటర్



పల్నాడు జిల్లా. సత్తెనపల్లి. జూలై 15 (ప్రజాపాలన ప్రతినిధి.): దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో అనగారిన వర్గాల పిల్లల అభ్యున్నతి కొరకు చంద్రబాబునాయుడు కాలనీలో బడికి గైహాజరవుతున్న పిల్లలకు మరియు బడి బయట ఉన్న పిల్లలకు విద్య పై మక్కువ పెంచేందుకు ఔట్ డోర్ లెర్నింగ్ సెంటరని ప్రాథమిక పాఠశాల నందు ఏర్పాటు చేశారు,ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విద్యాశాఖ అధికారి–1 ఏసుబాబు, దళిత బహుజన రిసోర్ సెంటర్ రీజినల్ కోఆర్డినేటర్ చిన్నప్ప, ప్రధానోపాధ్యాయులు బషీర, ఉపాధ్యాయులు శ్రీనివాసరావు, పాఠశాల విద్య కమిటీ చైర్మన్ కళ్యాణి, డిబిఆర్సి సిటీ కోఆర్డినేటర్ వేణు మరియు ఔట్ డోర్ లెర్నింగ్ సెంటర్ ఉపాధ్యాయులు థామస్ పాల్గొన్నారు, కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ ఎం.ఈ.ఓ ఏసుబాబు మాట్లాడుతూ అంబేద్కర్ గారి లాగా పిల్లలంతా చిన్న వయసు నుంచే విద్యపై మక్కువ పెంచుకున్నట్లయితే సమాజంలో మంచి గౌరవం పొందుతారని పిల్లలకు తెలియజేశారు, ప్రతిరోజు సాయంత్రం 4 గంటల నుండి 6 గంటల వరకు నిర్వహించే ఈ ఔట్ డోర్ లెర్నింగ్ సెంటరను బడి బయట ఉన్న పిల్లలందరూ ఉపయోగించుకునే విధంగా చూడాలని ఉపాధ్యాయులకు తెలిపారు, డిబిఆర్సి రీజినల్ కోఆర్డినేటర్ చిన్నప్ప మాట్లాడుతూ పిల్లలకు విద్య పై ఆసక్తిని కలిగించేందుకు వివిధ రకాల ఆట వస్తువులను, మరియు వీటి ద్వారా విద్యను బోధించేందుకు అర్హులైన ఉపాధ్యాయులను నియమించామని తెలియజేశారు, పిల్లలను చెత్త సేకరణకు మరియు వివిధ పనులకు తీసుకు వెళ్లకుండా వారినీ ప్రతిరోజు ఓఎల్సీ సెంటర్ కు పంపించాలని తల్లిదండ్రులకు తెలియజేశారు, పిల్లలు ఉన్నత స్థాయికి ఎదగాలంటే దానికి తల్లిదండ్రులు సహకారం ఎంతో అవసరమని అన్నారు, ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినందుకు కాలనీవాసులు వర్షం వ్యక్తం చేశారు.

# వడ్లమానులో జగనన్న సురక్ష క్యాంపు



ఆగిరిపల్లి, జూలై 15, ప్రజాపాలన ప్రతినిధి:మండల పరిధి వడ్లమాను గ్రామ సచివాలయం ఆవరణలో గ్రామ సర్పంచ్ జలసూత్రం లక్ష్మీ కుమార్ అధ్యక్షుల శనివారం జగనన్నసురక్ష శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథి నూజివీడు శాసనసభ్యులు మేకావెంకట ప్రతాప్ అప్పారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రతాప్ మాట్లాడుతూ వడ్లమాను గ్రామంలో 13 కోట్ల 77 లక్షల రూపాయలతో సిమెంట్ రోడ్లు, రైతు భరోసా కేంద్రాలు, సచివాలయాల భవనాలు తదితర అభివృద్ధి పనులు చేయటం జరిగిందన్నారు. లబ్ధిదారులకు 1264 ఆదాయం, బర్త్, డెత్ తదితర పలు సర్టిఫికెట్లను ఎమ్మెల్యే అందజేశారు. ఎన్నుకున్న ప్రజలకు అన్ని విధాలుగా చేదోడు వాదోడుగా ఉండాలని ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఆకాంక్షని అన్నారు. జగనన్న ప్రభుత్వం పేద ప్రజలకు మరిన్ని సౌకర్యాలు అందజేయాలని, గ్రామాల్లో ఎవరైనా అర్హులైన వారు మిగిలి ఉంటే పథకాలు అందజేయాలనే లక్ష్యంతోనే సురక్ష కార్యక్రమం అమలు చేస్తున్నారని, అర్హతే ప్రామాణికంగా కులం, మతం, పార్టీలు చూడకుండా సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వానిది, మళ్లీ జగనన్న ను ముఖ్యమంత్రిగా చేసుకోవాలని పేద, బడుగు, బలహీన వర్గాల కోసం ప్రణాళికతో సేవలందించేది జగనన్న ఒక్కరేనని తెలిపారు. జగనన్నకు చెబుదాం, గడపగడపకు- మన ప్రభుత్వం, జగనన్న సురక్ష, మా నమ్మకం- నువ్వే జగన్ లాంటి కార్యక్రమాల ద్వారా నిత్యం ప్రజల్లోనే ఉంటూ, వారి సమస్యలు పరిష్కరిస్తున్నామన్నారు. గత తెలుగుదేశం ప్రభుత్వంలో మాదిరి జన్మభూమి కమిటీలు ఏర్పాటు చేసి, ప్రజల నుంచి లంచాలు, కమిషన్లు వసూలు చేసే రోజులు పోయాయనీ, చంద్రబాబు ప్రభుత్వంలో మాదిరిగా మధ్యవర్తులు, బ్రోకర్లు, దళారుల వ్యవస్థకు చరమగీతం పాడిన ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కోఆపరేటివ్ సొసైటీ చైర్మన్ దేశిరెడ్డి రాఘవరెడ్డి, ఎంపీపీ గోళ్ల అనూష, జడ్పిటిసి పిన్నిబోయిన వీరబాబు, మండల ప్రత్యేక అధికారి పి వెంకటరత్నం, ఎంపీడీవో పి శంకర్రావు, మండల వైసిపి అధ్యక్షులు వల్లగాని నరసింహారావు, మండల జేఏసీ కన్వీనర్ నండూరు భాస్కర్ ప్రసాద్, స్థానిక ఎంపీటీసీ రాణి మేకల సత్యనారాయణ (లాయర్), మండల నాయకులు మచ్చ హరిబాబు, ప్రజాప్రతినిధులు, మండల వివిధ శాఖల అధికారులు, డిప్యూటీ తాసిల్దార్ పవన్ కుమార్ , ఏపిఎం బొలగాని రామకృష్ణ ,గ్రామ పంచాయతీ కార్యదర్శి ఎస్ కే మీర్జావలి, వీఆర్వో నాగరాజు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, లబ్ధిదారులు వైయస్ఆర్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నందిగామ నియోజకవర్గంలో పండుగలా.. జగనన్న సురక్ష క్యాంపులు ..



ప్రజాపాలన ప్రతినిధి: చౌటపల్లి – కంచల గ్రామాల్లో శనివారం నిర్వహించిన జగనన్న సురక్ష క్యాంపుల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు..జగనన్న సురక్ష క్యాంపు విశిష్టత.. ఆవశ్యకతను ప్రజలకు వివరిస్తున్న డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు..ప్రజల అవసరాలకు అనుగుణంగా పథకాలు.. కార్యక్రమాలు అమలు చేస్తున్న ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు ..జగనన్న సురక్ష క్యాంపు మంచి నిర్ణయం.. సీఎం జగన్ పాలన బాగుందంటూ హర్షం వ్యక్తం చేస్తున్న సర్టిఫికెట్లు అందుకున్న లబ్ధిదారులు ..ప్రజల ఇంటి వద్దకే ప్రభుత్వ సేవలు చేరాయన్న డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు..గత తెలుగుదేశం హయాంలో చంద్రబాబు ప్రభుత్వంలో ఈ విధంగా ప్రజల మధ్యకు వచ్చి మంచి చేసిన దాఖలాలు ఉన్నాయా.. అనేది ప్రజలు ఆలోచించాలన్న డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు ..ఈ కార్యక్రమాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు ..

## ధ్య తరగతి ప్రజలు స్థిర నిధిని ఏర్పాటు చేసుకోండి: ఎమ్మెల్యే ప్రతాప్



నూజివీడులోని మధ్య తరగతి ప్రజల భవిష్యత్తును కాంక్షించి రాష్ట్ర ప్రభుత్వమే నేరుగా ఎంఆర్ అప్పారావు కాలనీలో జగనన్న స్మార్ట్ టౌన్షిప్పు నెలకొల్పటం శుభ పరిణామమని స్థానిక శాసనసభ్యులు మేకా వెంకట ప్రతాప్ అప్పారావు ఉద్ఘాటించారు. ప్రజల భవిష్యత్తును ఆలోచించి ప్రభుత్వ మార్కెట్ ధర కంటే తక్కువ ధరకే అమ్మకాలు జరుపుతున్న ఈ ప్లాట్లను నియోజకవర్గ ప్రజలు కొనుగోలు చేసుకోవాలని కోరారు. శనివారం నూజివీడు ఆర్ అండ్ బి అతిథి గృహంలో మీడియా ప్రతినిధుల సమావేశాన్ని ఏర్పాటు చేసి జగనన్న స్మార్ట్ టౌన్షిప్ ప్రత్యేకతలను ఎమ్మెల్యే వివరించారు. ఎం.ఆర్.అప్పారావు కాలనీ దగ్గరలో టౌన్షిప్పు ఏర్పాటు చేయటం ద్వారా ఈ ప్రాంతం అభివృద్ధి వైపు పరుగులు తీస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ ప్రాంతంలో క్రికెట్ స్టేడియం నిర్మాణం త్వరలో జరుగుతుందన్నారు. త్వరలోనే ఔటర్రింగ్రోడ్డు నిర్మాణం వంటి అభివృద్ధి పనులతో ఈ ప్రాంతమంతా ప్రగతి వైపు పరుగులు తీస్తుందని చెప్పారు. జిల్లాలో ఇప్పటి వరకు ఎక్కడా ఏర్పాటు చేయనంత విధంగా 40.78 ఎకరాల విస్తీర్ణంలో 393 ప్లాట్లతో అతి పెద్ద టౌన్షిప్ నిర్మాణం జరగటం నూజివీడు ప్రాంతానికి సరికొత్త యోగంగా భావిస్తున్నామన్నారు. ఏపీ సీఆర్డీఏ, డీటీసీపీ, ఏపీ రేరా విభాగాల అనుమతులతో ఏర్పాటువుతున్నఎంఐజీ లే అవుట్ మధ్య తరగతి ప్రజల భవిష్యత్తుకు భరోసాగా నిలుస్తోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు 20 శాతం రాయితీతో ప్లాట్లు అందిస్తున్నందున ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని పిలుపునిచ్చారు. ఇప్పటి వరకు ఎవరూ ఏర్పాటు చేయలేనంతగా 60 అడుగుల అంతర్గత ప్రధాన రహదార్ల కనెక్టివిటీతో 40 అడుగుల అంతర్గత రహదార్లతో ఏపీ సీఆర్డీఏ నెలకొల్పటం పట్ల అధికారులను అభినందించారు. ఏపీ సీఆర్డీఏ అదనపు కమిషనర్ షేక్ అలీం బాషా మాట్లాడుతూ మధ్య తరగతి ప్రజల ఆర్థిక స్థితిగతులను దృష్టిలో ఉంచుకొని సులభతర వాయిదా పద్ధతులలో బ్యాంకు రుణ సదుపాయాలను కల్పిస్తున్నామన్నారు. రూ.26 కోట్లతో జగనన్న స్మార్ట్ టౌన్షిప్లో మౌలిక సదపాయాలను అభివృద్ధి చేస్తున్నామన్నారు. ఈ సమావేశంలో నూజివీడు మున్సిపల్ వైస్ చైర్మన్ పగడాల సత్యనారాయణ, మున్సిపల్ కమిషనర్ అబ్దుల్ రశీద్, ఎమ్మార్వో ఎల్లారావు, తదితరులు పాల్గొన్నారు.

## "ముస్లిం మహిళలు ప్రతి రంగంలోనూ రాణించాలి": "సయ్యద్ మెహతాజ్ బేగం"



రైల్వే కోడూరు : ప్రజాపాలన ప్రతినిధి: సయ్యద్ మెహ తాజ్ బేగం మాట్లాడుతూ ముస్లిం మహిళలు ప్రతి రంగం లోనూ రాణించాలని ఆమె సూచించారు. ఇవాళ ముస్లిం సమాజం ఆర్థికంగా, సామాజికంగా, రాజ కీయంగా, చదువు వరంగా, వెనుకబడి ఉందని అటువంటి సమాజాన్ని ముందుకు తీసుకు వెళ్లే బాధ్యత ముస్లిం మహిళలు చేపట్టాలని, ఒక భార్యగా ఒక తల్లిగా బాధ్యతలు నిర్వర్తిస్తూ అలాగే మన పిల్లల భవిష్యత్తు కోసం ముస్లిం సమాజం యొక్క అభ్యున్నతి కోసం ముస్లిం మహిళలు ముందుకు రావాలని ఆమె పిలుపునిచ్చారు. ముస్లిం మహిళలు ఎవ్వరికి తీసిపోరని, ముస్లిం మహిళల తమ నైపుణ్యాల మీద దృష్టి పెట్టాలని, చదువులో, రాజకీయంలో, క్రీడారంగంలో వివిధ రంగాలలో ముందుకు దూసుకుపోవాలని ఆమె పేర్కొన్నారు. ఇస్లాం లో పురుషులకు, స్త్రీలకు సమాన హక్కులు కల్పించినప్పటికీ. అది పుస్తకాలలో చదువుకోవడానికి తప్ప నిజ జీవితంలో అమలు కావడం లేదని ఆమె తెలిపారు. ముస్లిం సమాజంలోనీ పురుషులు ఒకరిని ఒకరు విమర్శించుకోవడం తప్ప దేనికి పనికిరారని మన హక్కుల కోసం మనమే పోరాడాలని మన బిడ్డల భవిష్యత్తు కోసం ముస్లిం మహిళలు కదం తొక్కాలని ఆమె పిలుపునిచ్చారు.

## టిడిపితోనే ఆంధ్ర భవిష్యత్తు



గోకవరం జులై 15 ప్రజాపాలన: ఐదు కోట్ల మంది ఆంధ్రుల భవిష్యత్తు బాగుండాలంటే టిడిపితోనే సాధ్యమని గోపాలపురం, వెంకటనగరం, గాదెల పాలెం, ఇటుకాయలపల్లి టిడిపి నాయకులు ప్రజలకు అన్నారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ విడుదల చేసిన మిని మేనిఫెస్టో ను ఆయా గ్రామాల ప్రజలకు వివరించారు. ఆంధ్రప్రదేశ్ లో అభివృద్ధి ఆగిపోయిందని, అప్పుల తప్ప రాష్ట్రానికి ఏమి జగన్మోహన్ రెడ్డి మిగిల్చలేదని నాయకులు అన్నారు. పెరిగిన నిత్యవసర వస్తువుల రేట్లుతో ప్రజల జీవన విధానం భారంగా మారిందని టిడిపి నాయకులు అన్నారు. ఇసుక మాఫియా, మట్టి మాఫియా మద్యం మాఫియా రాష్ట్రంలో పెట్రేగిపోతుందని నాయకులు అన్నారు. రాష్ట్రంలో పెద్ద పెద్ద కొండలనే వైసిపి నాయకులు మింగేస్తున్నారని వైసిపి ధనదాహానికి సామాన్య ప్రజలు బలైపోతున్నారని నాయకులు అన్నారు.ప్రశ్నించిన వారిపై అక్రమ కేసులు పెడుతున్నారని టిడిపి నాయకులు అన్నారు. వైసీపీ పాలనతో రాష్ట్ర ప్రజలు విసుగెత్తిపోయారని ఎప్పుడు ఎలక్షన్లో వచ్చిన టిడిపిని నెగ్గించుకోవడానికి ప్రజలే సిద్ధంగా ఉన్నారని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట నియోజకవర్గ తెలుగు యువత అధికార ప్రతినిధి గళ్ళ. రాము, మండల తెలుగు యువత ప్రధాన కార్యదర్శి కోన శివనాయుడు, తొట్టా వెంకటపతి, పోశెట్టి అరవాల రాజు, మాజీ ఎంపీటీసీ పొలుసు కనకరాజు, ఇజ్జిన ఏసురత్నం, కొవ్వాడ దిలీప్, పొడుగు రాంబాబు తదితరులు నాయకులు పాల్గొన్నారు

## నిరుపేదలకు భూపంపిణీ

(మొదటి పేజీ తరువాయి)

గతంలో ఎన్ని ప్రభుత్వాలు, ఎంత మంది ముఖ్యమంత్రుల దగ్గరకు లంక భూముల రైతులు ధరఖాస్తులు పెట్టుకున్నా ఈ సమస్యకు పరిష్కారం దక్కలేదు. కానీ సీఎం జగన్ మాత్రం భూమిలేని నిరుపేదలకు లంక భూములు ఇచ్చేయాలని నిర్ణయించారు. మూడు కేటగిరీల్లో 9,062 ఎకరాల లంక భూములు విషయంలో రైతన్నలకు అనుకూలంగా అసైన్మెంట్ పట్టాలు, ఐదేళ్ల లీజు ఇవ్వడానికి జగన్ సర్కార్ తీసుకున్న నిర్ణయానికి రాష్ట్ర కేబినెట్ ఆమోదముద్ర వేసింది. 19,176 మంది రైతులకు మేలు జరుగుతోంది. ఓవైపు అసైన్డ్ భూములు, మరో వైపు లంక భూములు రెండు కలిపితే 63,191.84 ఎకరాలు అసైన్డ్ ల్యాండ్స్ నిరుపేదలకు దక్కనుంది. ఈ భూ పంపిణీ వలన రాష్ట్రంలోని 66,111 మందికి రైతులకు హక్కులు దక్కనున్నాయి.

## నాణ్యమైన మత్స్య ఉత్పత్తులు వ్యాపారానికి వాహనాలు పంపిణీ



గోకవరం జూలై 15 ప్రజ పాలన: మత్స్య శాఖ ద్వారా మంజూరు చేయబడిన 20 లక్షల రూపాయల విలువైన వాహనాన్ని శనివారం జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల చంటిబాబు ప్రారంభించారు. గోకవరం మండలంలో రంప ఎర్రం పాలెం గ్రామానికి చెందిన కళ్ళా సాయి దుర్గాప్రసాద్ అనే లబ్ధిదారికి ఈ వాహనాన్ని ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకం కింద సబ్సిడీ ద్వారా ఈ వాహనాన్ని అందజేసినట్టు తెలిపారు. మత్స్యకార కుటుంబాలకు ఆర్థిక బలోపేతానికి సీఎం జగన్మోహన్ రెడ్డి ఎస్సీ, ఎస్టీ ,బీసీలకు సబ్సిడీ మీద వాహనాలు అందజేస్తున్నారు అన్నారు. వాహనాలతోపాటు బ్రతికిన చేపలు, చేప విత్తనాల రవాణాకు పది ట్యాంకులు, పది ఆక్సిజన్ సిలిండర్లో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్యశాఖ అధికారి వి. కృష్ణారావు, అసిస్టెంట్ ఇన్స్పెక్టర్ కె. హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## వెనిగండ్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో జాబ్ మేళా

**జాబ్ మేళాకు విశేష స్పందనపెద్ద ఎత్తున హాజరైన నిరుద్యోగులు**



గుడివాడ,ప్రజాపాలన ప్రతినిధి. వెనిగండ్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో జాబ్ మేళా నిర్వహించారు. ఫార్మా రంగంలో అవకాశాలు తక్కువగా ఉన్నాయన్న విషయాన్ని కొంతమంది నిరుద్యోగ యువత వెనిగండ్ల రాము గారి దృష్టికి తీసుకురావడంతో వెంటనే స్పందించి ఆయన ఫార్మా కంపెనీలతో చర్చించి గుడివాడలో జాబ్ మేళా నిర్వహించాలని కోరారు. సెలబ్రిటీ లైఫ్ సైన్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ ఫార్మా విద్యార్థుల కోసం శనివారం జాబ్ మేళ నిర్వహించింది. ఫార్మా విద్యను అభ్యసించి సరైన అవకాశాలు రాక నిరుద్యోగులుగా మిగిలిపోయిన అనేక మంది ఈ జాబ్ మేళాను సద్వినియోగం చేసుకున్నారు. సెలబ్రిటీ లైఫ్ సైన్స్ ప్రతినిధులు జాబ్ మేళాకు హాజరైన వారి నుంచి తమకు కంపెనీకి కావలసిన వారిని ఎంపిక చేసుకున్నారు. ఇంటర్వ్యూలో ఎంపికైన వారికి అపాయింట్మెంట్ ఆర్డర్లను కంపెనీ ప్రతినిధులు అందజేశారు...

## అధికారపార్టీ నాయకుడిపైనే ఆక్రమంగా గంజాయి కేసు పెట్టాడంపై దళిత సంఘాల అవేదన



గుడివాడ : జగన్ అధికారంలోకి వచ్చిన తర్వాత దళితులను ఏ విధంగా హింసిస్తున్నారో ప్రతి దళితుడికి తెలిసిన విషయమే, కానీ పార్టీ కోసం ఎన్నో త్యాగలు చేసిన వ్యక్తిపైనే నేడు అధికారపార్టీకి చెందిన కొంత మంది నాయకులు మున్సిపల్ మాజీ ప్రతిపక్షనేత రవికాంత్పై ఆక్రమంగా గంజాయి కేసు పెట్టాడం దారుణమాని దళిత సంఘల నాయకులు కొడాలి రామరాజు, వాసే మురళీ, వేల్పుల నాగబాబు, కొదమల గంగాధర్, తంగిరాల మోహనదాసు, ఇంటూరి గజేంద్ర, జేమ్స్, మరియబాబులు అన్నారు. శనివారం స్థానిక కోతిబొమ్మ సెంటర్లోని అంబేద్కర్ విగ్రహానికి విన్నతి పత్రాని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుటుంబ తగాదాల వ్యవహారంలో కేసు నమోదు చేయాల్సి ఉండగా, దళితుడైన రవికాంత్పై గంజాయి విక్రయ కేసు నమోదు చేయడం దారుణామాన్నారు. రవికాంత్ అక్రమ అరెస్టు వ్యవహారంపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామన్నారు. రవికాంతును అన్యాయంగా అరెస్టు చేశారంటూ ఈ సందర్భంగా తల్లిందడ్రులు భాగ్యమ్మ, యోహాన్లు కన్నీరుతో ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు, రవికాంత్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## బైక్పై సాహస యాత్ర చేస్తున్న జనసేన నాయకుడికి ఆర్కె సత్కారం




గుడివాడ : పవన్ రావాలి, పాలన మారాలి అనే ఆకాంక్షతో రాష్ట్రవ్యాప్తంగా ప్రజా సమస్యలను తెలుసుకుంటూ బైక్పై సాహసయాత్ర చేస్తున్న జన నాయకుడు బాలాజీ శనివారం గుడివాడలోకి ప్రవేశించారు. అయనను జనసేన నాయకుడు మాచర్ల రామకృష్ణ(ఆర్ కె) ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆర్కె మాట్లాడుతూ జనసేన పార్టీ అధ్యక్షులు పవన్కళ్యాణ్ ప్రవేశపెట్టిన జనసేన జనవాణి ద్వారా ప్రజల సమస్యలు తీసుకోవడం కోసం నాగార్జునసాగర్ డ్యాం నుండి రాష్ట్రవ్యాప్తంగా బాలాజీ బైక్ యాత్ర చేయడం అభినందనీయమన్నారు. యాత్రలో తెలుసుకున్న సమస్యలను పవన్కాల్యాణ్ బాలాజీ అందజేయడం గొప్ప విషయమన్నారు. వచ్చే ఎన్నికల్లో పవన్కళ్యాణ్ సియం అవడం ఖాయమన్నారు. ఇలాంటి సాహస యాత్ర చేస్తున్న బాలాజీకి జనసేన పార్టీ తరఫున హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపి సత్కరించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు నూనె అయ్యప్ప చరణ్, తేజ్, దివిలి సురేష్, గంట అంజి, తదితరులు, పాల్గొన్నారు

# నూతన సాంప్రదాయానికి తెరలేపిన సాయిధరమ్‌తేజ




హైదరాబాద్ (ప్రజాపాలన ప్రతినిధి): దేవునికి భక్తునికి మధ్యలో ఈ పూజారులు,పాస్టర్లు, మౌలాలీలు వీళ్ళందరూ అవసరమా అనే దృక్పథంతో నూతన సాంప్రదాయానికి సాయిధర్మతేజ్ తెరలేపారా అని ప్రజలందరు చర్చించుకుంటున్నారు.కొన్ని రోజుల క్రితం శ్రీకాళహస్తి ఆలయాన్ని సందర్శించిన సినిమా హీరో సాయి ధరమ్ తేజ్ సుబ్రహ్మణ్య స్వామి వారికి స్వయంగా హారతి ఇవ్వడం చర్చనీయాంశంగా మారింది. ఆలయం లో పూజారులు హారతి ఇవ్వడం ఆచారంగా ఇప్పటి వరకు కొనసాగుతుండగా, దేవుడికి భక్తుడికి మధ్య అనుసంధానంగా ఎవరి అవసరం లేదని, అన్ని మతాలలో ఇలాగే మధ్యవర్తుల లాంటి వారి అవసరం లేకుండా మనమే స్వయంగా ధూప దీప నైవేద్యాలు సమర్పించుకుంటే భక్తి, ముక్తి దొరుకుతుందన్నది సాయి ధరమ్ తేజ్ చర్యల ద్వారా ప్రస్ఫుటమయ్యాయని పలువురు చర్చించుకుంటున్నారు. సాయిధరమ్ తేజ్ చేసిన చర్య పట్ల ప్రజలందరూ స్వాగతిస్తున్నారు.భగవంతునికి, భక్తునికి మధ్య అనుసంధానంగా ఎవరు ఉండకుండా అన్ని మతాల వారు దీన్ని ఆదర్శంగా తీసుకొంటే బావుంటుందని పలువురు చర్చించుకుంటున్నారు.

## రాజంపేట బైపాస్ రోడ్డు వద్ద బైకును కారు ఢీకొని ఒకరు మృతి..



రాజంపేట అంతరాత్మ ప్రతినిధి:బైకు పైన వెళుతున్న మురళీకృష్ణ(60), అక్కడికక్కడే మృతి చెందగా, అతివేగంతో ఢీకొట్టిన కారు ఆగకుండా వెళ్ళడం జరిగింది..పూర్తి వివరాలు తెలియాల్సి వుంది.

## ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్ సమక్షంలో ఘనంగా ఎంపీపీ మంచికంటి వెంకటేశ్వర్లు జన్మదిన వేడుకలు



గుర్రంపోడు:(అంతరాత్మ ప్రతినిధి): నల్లగొండ జిల్లా ఎంపీపీల ఫోరం అధ్యక్షుడు మంచికంటి వెంకటేశ్వర్లు 65 వ జన్మదిన వేడుకలు శనివారం గుర్రంపోడు మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో నాగార్జునసాగర్ శాసనసభ్యులు నోముల భగత్ కుమార్ సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గుర్రంపోడు మండల కేంద్రంలోని రెడ్డి గార్డెన్ ఫంక్షన్ హాల్ నుండి మండల పరిషత్ కార్యాలయం వరకు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం అభిమానులు,ప్రజాప్రతినిధులు, కార్యకర్తల మధ్య నాగార్జునసాగర్ శాసనసభ్యులు నోముల భగత్ కుమార్ కేక్ కట్ చేసి మంచికంటి వెంకటేశ్వర్లుకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజాప్రతినిధులు అభిమానులు మంచికంటిని గజమాలతో, శాలువాలతో సత్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మంచికంటి వెంకటేశ్వర్లు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని భవిష్యత్తులో మరెన్నో పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు,బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు సాదం సంపత్ కుమార్,పెద్దవూర జెడ్పీటీసీ అబ్బిడి కృష్ణారెడ్డి,ఎంపీడీవో శ్రీపాద సుధాకర్ ,గుర్రంపోడు వైస్ ఎంపీపీ వజ్జ రామేశ్వరీ ధనుంజయ,పీఏసీఎస్ చైర్మన్ ఆవుల వెంకన్న యాదవ్,బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గజ్జెల చెన్నారెడ్డి,ప్రధాన కార్యదర్శి రామగిరి చంద్రశేఖర్ రావు, ఉపాధ్యక్షుడు వెలుగు రవి ముదిరాజ్,యువజన అధ్యక్షుడు కుప్ప పృధ్విరాజ్, సోషల్ మీడియా అధ్యక్షుడు మర్ల రమేష్ యాదవ్, సర్పంచులు చాడ చక్రవర్తి,వడిత్య రజిత నాగరాజు నాయక్,జక్కల భాస్కర్,మండలి దీవ రాములు,ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు దోటి చంద్రమౌళి, ఎంపీటీసీలు,బీఆర్ఎస్ వివిధ అనుబంధ సంఘాల నాయకులు, ప్రజా ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు,అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

_నా వారికి ఇల్లు నిర్మించి ఆకుటుంబ సభ్యులను ఆదుకోవాలని స్థానిక గ్రామ ప్రజలు ఆ కుటుంబ సభ్యులు కోరుతున్నారు

# వెస్సో గౌరవ దాతల సహకారంతో దుర్గాదేవికి సహాయం




:పశ్చిమ గోదావరి జిల్లా ప్రజాపాలన ప్రతినిధి: తణుకు నివాసి శ్రీమతి వాసాభక్తుల దుర్గా దేవి (డివోర్సీ) ఇద్దరి పిల్లలతో తన పుట్టింటి వారి సంరక్షణలో ఉన్నారు. జీవనోపాధి కొరకు స్థానిక షాపింగ్ మాల్ లో పని చేసే వారు. తెలియని అనారోగ్యంతో బాధ పడుతున్న కూతురు తేజ వర్షిణి(9)కి గత సంవత్సరం నుంచి పుట్టింటి వారి సహాయంతో ఆరు లక్షలు వరకూ అప్పు చేసి అనేక వైద్య పరీక్షలు చేయించారు. దురదృష్టవశాత్తూ, గత నెలలో పాపకు బ్లడ్ కేన్సర్ (లుకేమియా) అని వైద్యులు నిర్ధారించారు. రోగ నిర్దారణ లేటు అవడంతో, లంగ్స్, కిడ్నీ తో పాటు వెన్నెముక పై కూడా ప్రభావం పడి పాప నడవలేక మంచానికే పరిమితమైంది. వైద్యులు పాప శరీరం కీమో థెరపీ, రేడియేషన్ కు సహకరించదని చెప్పారు.వేరే దారి లేక ప్రత్యామ్నయంగా కర్ణాటక బోర్డర్ లోని ఆయుర్వేద చికిత్సాలయంలో 'అవుట్ పేషెంట్' వైద్యం చేయిస్తున్నారు. వైద్య ఖర్చులకు, బలవర్ధకమైన ఆహారానికి, నెలకు 20,000/- ఖర్చు అవుతుందని, పాప కోలు కోవటానికి రెండు సంవత్సరాలు పడుతుందని, ఆర్థిక సహాయం చేయమని దుర్గా దేవి స్థానిక నాయకులు మందరపు మనోహర్ గారి ద్వారా వెస్సోని ఆశ్రయించారు. వెస్సో గౌరవ దాతల సహకారంతో దుర్గాదేవి కి రూ.62,200/-లు అందచేసింది.ఈ సందర్భంగా వెస్సో ట్రస్ట్ కార్యదర్శి డాక్టర్ బంగారు శ్రీనివాస్ మాట్లాడుతూ భర్త ఆదరణ కోల్పోయి, పాప సంరక్షణ కోసం ఉన్న చిన్న ఉద్యోగం వదులుకొని, కూతురు ప్రాణాలు కాపాడు కోవాలని ఒంటరి పోరాటం చేస్తున్న ఒక తల్లికి సమయానికి ఆర్థిక సహాయం చేసి ఆదుకొన్న '90' మంది గౌరవ దాతలకు హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు.

## జేఏసీ చైర్మన్ యం.సునీల్ కుమార్‌కి అభినందనలు: వినుకొండ రాజారావు



ప్రజాపాలన ప్రతినిధి: ఉద్యోగ హక్కుల కోసం ఆత్మగౌరవం కోసం అలుపెరుగని పోరాటం చేస్తున్న ఆంధ్రప్రదేశ్ ఎస్సీ, ఎస్టీ గజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ యం.సునీల్ కుమార్ గారిని నేడు తాడేపల్లిలోని సిఎస్ఆర్ రెసిడెన్సీలో ఎనిబెర బాబూరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాష్ట్రంలోని 23 ఎస్సీ,ఎస్టీ ఉద్యోగ సంఘాలు ఐక్య తీర్మానంతో జాయింట్ యాక్షన్ కమీటి చైర్మెన్ గా యం.సునీల్ కుమార్ గారిని ఎకగ్రీవంగా ఎన్నిచేయడం జరిగింది. సునీల్ కుమార్ గారిని జేఏసీ చైర్మన్ గా ఎన్నికచేయడం వారి యొక్క పోరాటపటిమకు నిలువుద్దమని, పదవులు కోరుకుంటే రావని పనిచేసే వారికి వస్తాయంటానికి నిదర్శనం సునీల్ గారేనని,ఉద్యోగలోకం పెద్దాయన గా పిలువబడుతున్న సునీల్ కుమార్ గారికి అన్ని సంఘాలు కలసి పెద్ద బాధ్యత ను అప్పగించడం ఆయన సమర్ధతను తెలియజేస్తుందని, వీరి ఆధ్వర్యంలో ఎస్సీ,ఎస్టీ ఉద్యోగులు,అధికారుల రాజ్యాంగపు హక్కులు కాపాడబడాలని ఆకాంక్షిస్తూ నేటి సమావేశానికి ప్రత్యేక అతిథిగా పాల్గొని, సమావేశంలో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సర్వీసెస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు వినుకొండ రాజారావు ప్రత్యేకించి అభినందించారు.ఈ కార్యక్రమంలోవివిధ సంఘాల నాయకులు మురికిపూడి దేవపాల్,కె.వి.రమణ, ఆర్ టి.సి అబ్రహం,నక్కా కాంతారావు, దేవరకొండ వెంకటేశ్వర్లు,కో ఆపరేటీవ్ జయకర్,ఆవుల కళ్యాణి,ఇయస్.ఐ.నల్లయ్య, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి స్మగ్లింగ్ వెనుక బైక్ చోరీల కథ..!




విశాఖపట్టణం, జూలై 15 :అల్లూరి జిల్లా మాడుగుల కొత్తపల్లి జలపాతం వద్ద కొంతమంది యువకులు టూరిస్టుల మాదిరిగా అనుమానాస్పదంగా కనిపించారు. వారిని పోలీసులు ఆపి ప్రశ్నించేసరికి నీళ్లు నమిలారు. చెక్ చేస్తే గంజాయి ఏజెన్సీ నుంచి కొనుగోలు చేసి ఇతర జిల్లాల్లో అమ్మకాలు చేస్తున్న బ్యాచ్ అది. కేసు నమోదు చేసిన మాడుగుల పోలీసులు.. వారిని ఇంటరాగేషన్ చేశారు. తప్పును ఒప్పుకునే సరికి.. బాబ్జి, బత్తుల సాయికిరణ్ లను అరెస్టు చేసి కటకటాల వెనక్కు నెట్టారు. గతేడాది ఏప్రిల్ 24న ఇది జరిగింది.గంజాయి కేసులో కూపి లాగిన పోలీసులకు దిమ్మతిరిగే వాస్తవం వెలుగులోకి వచ్చింది. నెల్లూరు, గుడివాడ ప్రాంతాలకు చెందిన షేక్ బాబ్జి, సాయికిరణ్.. బైక్ దొంగలు. వాళ్లకు సయ్యద్, సాయిరాం అనే మరో ఇద్దరి సహకారం. వీళ్లు వేర్వేరు జిల్లాల్లో బైక్‌లను చోరీలు చేస్తుంటారు. వీళ్లకు అల్లూరి జిల్లా చింతపల్లి మండలం అన్నవరంకు చెందిన శివ, జి మాడుగుల మండలం చిన్నబంధ వీధికి చెందిన చంటి పరిచయమయ్యారు. వీరి పరిచయం కాస్త బైక్ చోరీల దగ్గర నుంచి గంజాయి స్మగ్లింగ్ వరకు చేరింది. ఎలా అంటే.. బైకులు చోరీలు చేస్తున్న బాబ్జి, సాయికిరణ్‌లు గంజాయి రుచి చూసారు. అనుకున్నదే తడవుగా అల్లూరు ఏజెన్సీకి వాలిపోయి.. శివ, చంటిలతో చేతులు కలిపారు. అప్పటికే గంజాయి వ్యాపారంలో ఆరితేరిపోయిన శివ, చంటి.. సాయి కిరణ్, బాబ్జిలకు గంజాయి సప్లై చేయడం ప్రారంభించారు. ఇదే సమయంలో.. గంజాయి కోసం డబ్బులకు బదులుగా.. చోరీ చేసిన విలువైన బైకులను ఆఫర్ చేశారు బాబ్జి, సాయికిరణ్. దీంతో.. ఆ బైక్‌లను అమ్మడం ప్రారంభించాడు శివ. ఆ తర్వాత ఈ కేసులో సాయిరాం, సయ్యద్ అనే మరో ఇద్దరిని అరెస్ట్ చేశారు.అప్పటికే గంజాయి కేసులో పట్టుబడిన బాబ్జి, సాయికిరణ్‌లు.. పోలీసుల విచారణలో కీలక విషయాలు బయటపెట్టారు. తాము బైకు చోరీ దొంగలమని చెప్పుకొచ్చారు. మరి ఈ గంజాయి వ్యవహారం ఏంట్రా అనే ప్రశ్నించేసరికి.. ఈ వస్తు మార్పిడి విధానంలో గంజాయి సప్లై వ్యవహారం గుట్టు విప్పారు. అరెస్ట్ అయిన సమయంలో పోలీసుల ఇంటరాగేషన్లో శివ,చంటి పేర్లను చెప్పుకొచ్చారు. ఇద్దరు అరెస్ట్ అయిన కొంతకాలానికి.. అదే కేతులో చిన్నబంధ వీధికి చెందిన చంటిని కూడా పోలీసులు పట్టుకున్నారు. మరి బైకులన్నీ ఏమయ్యాయి అంటే.. అవన్నీ వంశీ దగ్గరే ఉన్నాయని చెప్పుకొచ్చాడు చంటి.ఈ కేసులో పరారీలో ఉన్న శివ అలియాస్ వంశీ కోసం పోలీసులు గాలిస్తూనే ఉన్నారు. పోనీ దొంగలించిన బైకులు ఎక్కడైనా ఉంటాయా అనే దాని పైన పోలీసులు ఆరా తీశారు. కానీ ఎక్కడ ఆచూకీ లభించలేదు. చివరకు మాడుగుల తహసీల్దారు కార్యాలయం కూడలిలో వంశి వస్తున్నాడని తెలుసుకున్న పోలీసులు మాటువేసి.. పట్టుకున్నారు. అతన్ని పట్టుకునే విచారించేసరికి ఈ బైక్‌ల గోప్యం గుట్టు బయటపడింది. బాబ్జి బత్తుల సాయికిరణ్‌ల నుంచి.. గంజాయి వస్తు మార్పిడి విధానంలో బైకులను తీసుకున్న.. తాను వాటిని సరైన రికార్డులు లేకపోవడంతో కొండ కోనల్లో దాచిపెట్టినట్టు చెప్పుకొచ్చాడు. ఒడిస్సాలోని సిమిలిగూడలో అన్నిటినీ ఒకేసారి స్క్రాప్ దుకాణానికి అమ్మాయిలని ప్లాన్ చేసినట్టు చెప్పుకొచ్చాడు. వంశీని పట్టుకున్న తర్వాత ఎంటరాగేషన్ చేసిన.. బైకులు దాచిపెట్టిన ప్రాంతాలపై ఆరా తీశారు. అన్నవరం కొండ కోనల్లో.. దాచిపెట్టిన బైక్లను గుర్తించగలిగారు. ఒకటి కాదు రెండు కాదు ఏకంగా 12 బైకులను స్వాధీనం చేసుకున్నారు పోలీసులు. 12 బైకులను స్వాధీనం చేసుకున్న జిమాడుగుల పోలీసులు.. ఎస్పి తుహిన్ సిన్హా దృష్టికి తీసుకెళ్లారు. ఆ బైకులన్నీ వెరిఫై చేసేసరికి.. ఉమ్మడి తూర్పు పశ్చిమగోదావరి జిల్లాతో పాటు.. ప్రకాశం కృష్ణా జిల్లాల్లో చోరీకి గురైనట్టు ఫిర్యాదులు కూడా. 12 బైకుల్లో 10 బైకుల చోరీ ఎఫ్ఐఆర్‌లు కూడా ఆయా జిల్లాల్లో నమోదయ్యాయి. మరో రెండు బైకులు.. చోరీకి గురైనట్టు ఎక్కడా.. నమోదు కాలేదని అన్నారు అల్లూరి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా. కేసును అత్యంత చాకచకంగా ఛేదించిన జి మాడుగుల సిఐ సత్యనారాయణ, ఎస్సై శ్రీనివాసరావు, ఏఎస్ఐ మచ్చ రాజుతో పాటు సిబ్బందిని అభినందించారు ఎస్పి. ఇదీ.. వస్తు మార్పిడి విధానంలో ఈ గంజాయి, బైక్ చోరీల వ్యవహారం..! ఎక్కడో గంజాయి కేసుకూపి లాగితే.. ఈ బైకు చోరీల దొంకంతా కదిలింది. నిజంగా ఈ నిందితులను ట్రాక్ చేసిన పోలీసులకు సెల్యూట్ చేయాల్సిందే..!

## వ్యాపార వర్గాలకు చెందిన మీటింగుకు హాజరైన వ్యాపారస్తులు , ప్రముఖులు



ఎన్టీఆర్ జిల్లా .ప్రజాపాలన ప్రతినిధి: విజయవాడ భవానిపురం నందు గాంధీబొమ్మ రోడ్ లో ఎంతో పేరెన్నిక గల విజేత ఇంగ్లీష్ మీడియం స్కూల్లో వ్యాపారస్తులు మరియు విద్యావేత్తలతో మీటింగ్ జరిగినది ఈ సమావేశం కు వైఎస్ఆర్సిపి రాష్ట్ర వాణిజ్య విభాగ అధ్యక్షులు కొండపల్లి బుజ్జి మరియు వైఎస్ఆర్సిపి రీజినల్ కోఆర్డినేటర్. నాలం నాగేశ్వరరావు మరియు రాష్ట్ర సంయుక్త కార్యదర్శి శివ. మరియు ప్రముఖ వ్యాపారవేత్త కాసుల రామారావు. మరియు విజేత ఇంగ్లీష్ మీడియం స్కూల్ అధినేత ప్రముఖ కార్పొరేటర్ అయినటువంటి యరడ్ల ఆంజనేయ రెడ్డి. తదితర వ్యాపార వర్గాలకు చెందిన వ్యాపారస్తులు ఈ మీటింగుకు హాజరైనారు ఈ మీటింగులో ఐపాక్ వారు వైఎస్ఆర్సిపి పార్టీ చేసినటువంటి ఈ నాలుగు సంవత్సరాల కాలంలో ఎంతో డెవలప్మెంట్ జరిగినటువంటి విషయాలు వ్యాపారవేత్తలకు మరియు విద్యావేత్తలకు చెప్పడం జరిగింది వ్యాపారస్తులు చిన్నచిన్న సమస్యలు చర్చించుకోవడం కూడా జరిగింది వైయస్ జగన్మోహన్ రెడ్డి నాలుగు సంవత్సరాల కాలమందు చేసినటువంటి మంచి పనులకు వ్యాపారవేత్తలు విద్యావేత్తలు ఎంతో సంతోషించి ఇకముందు కూడా జగన్మోహన్ రెడ్డి నాయకత్వం కావాలి అని మేము వారికే మా యొక్క సపోర్టు ఉంటుందని చెప్పియున్నారు ఈ మీటింగు చాలా సక్సెస్ఫుల్గా జరిగింది.

## గూడేల రమేష్‌ను హాస్పిటల్ కి వెళ్లి పరామర్శించిన ఎమ్మెల్యే వెలంపల్లి



ఎన్టీఆర్ జిల్లా విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి: పశ్చిమ 47వ డివిజన్ నివాసి గూడేల రమేష్ ఆరోగ్య పరిస్థితి విషయమై హాస్పిటల్ కి వెళ్లిన మాజీమంత్రి పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు. కొన్ని రోజుల క్రితం కాలికి ఇన్ఫెక్షన్ వచ్చిందని ఎమ్మెల్యే ని ఆశ్రయించిన రమేష్. హాస్పిటల్ యాజమాన్యానికి ఫోన్ చేసి అతనికి మెరుగైన చికిత్స అందించమని చెప్పినానంతరం హాస్పిటల్లో అడ్మిట్ అయి, చికిత్స పొందుతున్నాడు. అతని ఆరోగ్య స్థితిగతులను, జరుగుతున్న చికిత్స గురించి తెలుసుకొనుటకు నిన్న హాస్పిటల్ కి వెళ్లి అతనిని పరామర్శించడం జరిగింది. తదుపరి డాక్టర్లతో మాట్లాడి అతనికి మెరుగైన వైద్యం అందించమని సిఫార్సు చేయడం జరిగింది. మరియు నగర్ మేయర్ భాగ్యలక్ష్మి, 47 డివిజన్ వైసీపీ నాయకులు గోదావరి బాబు రెడపంగు క్రాంతి తదితరులు రమేష్ ని పరామర్శించడం జరిగింది.

## జగన్ మూర్ఖత్వం, అహంకారం పోలవరానికి శాపంగా మారాయి


**తెదేపా నేత, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వర రావు**



అవనిగడ్డ :ప్రజాపాలన ప్రతినిధి: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పై టీడీపీ సీనియర్ నేత దేవినేని ఉమామహేశ్వరరావు విమర్శలు గుప్పించారు. భవిష్యత్తుకు గ్యారెంటీ చైతన్య రథయాత్ర కార్యక్రమంలో భాగంగా అవనిగడ్డ నియోజకవర్గం ఘంటసాల, శ్రీకాకుళంలో పార్టీ నేతలతో కలసి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జగన్ మూర?త్వం, అహంకారం పోలవరానికి శాపంగా మారాయని విమర్శించారు. పోలవరం నిలిచిపోవడానికి కారణం జగన్‌రెడ్డే కారణమన్నారు. రివర్స్ టెండర్ డ్రామాలో జగన్ రెడ్డి కోట్లు దోచిపెట్టారని ఆరోపించారు. ముఖ్యమంత్రి నీ మూర?త్వం వల్ల డయా ఫ్రామ్ వాల్ కొంతమేర దెబ్బతిన్నదని అన్నారు. దెబ్బతిన్న పనులను మీడియా చూపిస్తుందని అందరిని కట్టడి చేశారని విమర్శించారు. 31 మంది ఎంపీలు ఢిల్లీలో గడ్డి పీకుతున్నారన్నారు. పోలవరం దేశానికీ గుండె కాయ లాంటి ప్రాజెక్ట్ అని చెప్పుకొచ్చారు. 195 టీఎంసీల నీళ్లు నిల్వ ఉంచాల్సి ఉందని.. దాన్ని 91 టీఎంసీలకు తగ్గించి, నిర్వాసితులను గోదావరిలో ముంచేశారని మండిపడ్డారు. పోలవరం డ్యామ్‌ను నట్టేట ముంచేశారన్నారు. పోలవరం పాపాలన్నింటికీ జగన్ రెడ్డి నిర్ణయాలే కారణమని ఆరోపించారు. వరద వచ్చే సమయంలో ప్రభుత్వం బాధ్యత తీసుకోవాలని.. రైతులకు సమాధానం చెప్తారని దేవినేని ప్రశ్నించారు. బుల్లెట్ దించుతానన్న మంత్రి అడ్రస్ లేదని, సంబరాలు రాంబాబు రికార్డింగ్ డాన్సులు వేసుకుంటూ తిరుగుతున్నాడని విమర్శించారు. వైసీపీ అవినీతి పాలన అంతమొందించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్, పెనమలూరు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ బోడె ప్రసాద్, గుడివాడ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ రావి వెంకటేశ్వర రావు, పెడన ఇంచార్జ్ కాగిత కృష్ణప్రసాద్, మాజీ డిప్యూటీ స్పీకర్ బూరగడ్డ వేదవ్యాస్ పార్టీ నేతలు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.



# వరల్డ్ వైడ్ సెన్సేషనల్ ఓపెనింగ్స్ అందుకున్న "బేబి"




లేటెస్ట్ గా మన టాలీవుడ్ లో మంచి బజ్ తో వచ్చిన యూత్ ఫుల్ డ్రామా చిత్రమే "బేబి". దర్శకుడు, రచయిత సాయి రాజేష్ నుంచి వచ్చిన ఈ హార్డ్ హిట్టింగ్ లవ్ డ్రామాలో అయితే ఆనంద్ దేవరకొండ, వైష్ణవి చైతన్య లు మెయిన్ లీడ్ లో అయితే నటించారు. మరి ఈ చిత్రం మొదటి షోస్ తోనే సాలిడ్ పాజిటివ్ టాక్ ని తెచ్చుకోగా ఈ చిత్రం అయితే ఒక్కసారిగా బాక్సాఫీస్ దగ్గర ఊపందుకుంది. దీనితో డే 1 కి హౌస్ ఫుల్స్ పడగా ఇప్పుడు అయితే వరల్డ్ వైడ్ గా మొదటి రోజు ఈ చిన్న సినిమా పెద్ద నంబర్స్ నే సెట్ చేసినట్టుగా తెలుస్తుంది. మరి మేకర్స్ చెప్తున్నా నెంబర్ ప్రకారం అయితే 7.1 కోట్ల గ్రాస్ ని ఈ సినిమా నమోదు చేసినట్టుగా తెలిపారు. ఇక దీనితో అయితే సాలిడ్ వీకెండ్ కూడా సినిమాకి ఉందని చెప్పాలి. మరి ఈ సినిమాకి విజయ్ బుల్గానిన్ సంగీతం అందించగా మాస్ మూవీ మేకర్స్ నిర్మాణం వహించారు.

# న్యూ ఇయర్ కి వెంకీ నవ్వుల హంగామా..!




టైటిల్ చూడగానే వెంకటేష్ సినిమా ఏదైనా న్యూ ఇయర్ కి రిలీజ్ అవుతుందని డౌట్ రావడం సహజమే.. కానీ ఇక్కడ ప్రస్థావించింది వెంకీ మామ గురించి కాదు వెంకీ సినిమా గురించి. లాస్ట్ ఇయర్ నుంచి టాలీవుడ్ లో రీ రిలీజ్ ట్రెండ్ కొనసాగుతుంది. హీరోల బర్త్ డే సందర్భంగా వారి సూపర్ హిట్ సినిమాలను రీ రిలీజ్ చేస్తూ వాటి ద్వారా వచ్చిన అమౌంట్ ని మంచి కార్యక్రమాలకు వాడుతున్నారు. స్టార్ సినిమాలతో పాటుగా ఆడియన్స్ ని ఎంటర్టైన్ చేసిన కొన్ని సినిమాలు రీ రిలీజ్ అవుతున్నాయి. వాటిలో 3 ఈ నగరానికి ఏమైంది సినిమాలు ఉన్నాయి. తరుణ్ భాస్కర్ డైరెక్ట్ చేసిన ఈ నగరానికి ఏమైంది సినిమా రీసెంట్ గా రీ రిలీజై షాకింగ్ కలెక్షన్స్ రాబట్టుకుంది. స్టార్ హీరో సినిమా వసూళ్లకు ఈక్వల్ గా ఈ సినిమా కలెక్ట్ చేసింది. ఇక అదే దారిలో మరో సూపర్ కామెడీ మూవీ వెంకీ రీ రిలీజ్ ప్లాన్ చేస్తున్నారు. మాస్ మహరాజ్ రవితేజ శ్రీను వైట్ల కాంబినేషన్ లో వచ్చిన వెంకీ సినిమా రిలీజై 20 ఏళ్లకు దగ్గరగా ఉంది. అందుకే ఈ సినిమాను రీ రిలీజ్ ప్లాన్ చేస్తున్నారు. వెంకీ సినిమాను డిసెంబర్ 30 31 1 మూడు రోజులు ప్రదర్శించేలా ప్లాన్ చేస్తున్నారు. శ్రీను వైట్ల డైరెక్షన్.. రవితేజ టైమింగ్ ఈ సినిమాకు ప్లస్ పాయింట్. ఇక ట్రైన్ కామెడీ ఈ సినిమాకే హైలెట్ అని చెప్పొచ్చు. ఇప్పటికీ ఈ సినిమాలోని సీన్స్ యూట్యూబ్ లో చూసి ఎంజాయ్ చేస్తుంటారు ఆడియన్స్. రీ రిలీజ్ కి వెంకీ పర్ఫెక్ట్ అని చెప్పొచ్చు. తప్పకుండా న్యూ ఇయర్ కి అందరికి నవ్వులు పండించేలా వెంకీ హంగామా ఉండబోతుందని చెప్పొచ్చు. శ్రీను వైట్ల రవితేజ కాంబినేషన్ లో వచ్చిన ఈ సినిమా రవితేజ కెరీర్ బెస్ట్ మూవీస్ లో ఒకటిగా నిలిచింది. రీ రిలీజ్ సినిమాల హడావిడిలో ఫ్యాన్స్ అత్యుత్సాహం హీరోలకు కొత్త తలనొప్పి తెస్తుంది. వారి ఉత్సాహాన్ని ఆపుకోలేని కొందరు థియేటర్ లో విధ్వంసాన్ని సృష్టిస్తున్నారు. తెరని చించడం క్రాకర్స్ కాల్చడం లాంటివి చేసి రీ రిలీజ్ సినిమా జోష్ ని ఒక ఇబ్బంది కరమైన వాతావరణంగా చేస్తున్నారు. సినిమాను ఇన్నేళ్ల తర్వాత మళ్లీ థియేటర్ లో చూడటం ఎగ్జైట్మెంట్ అనిపించినా థియేటర్ ప్రాపర్టీని చెడగొట్టే పనులు చేయడమన్నది సరైనది కాదని చెప్పొచ్చు.

# రజని స్టైల్ కా రాజా..!



సూపర్ స్టార్ రజనికాంత్ అంటే స్టైల్ కి కేరాఫ్ అడ్రస్ అన్నట్టే. సినిమాల్లో ఆయన వాకింగ్ స్టైల్ డైలాగ్ డెలివరీ డ్యాన్సింగ్ స్టైల్ ఇలా అన్ని నచ్చడం వల్లే ఆయన్ను సూపర్ స్టార్ చేశారు ఆడియన్స్. అసలు కండక్టర్ గా ఉన్న అతను హీరోగా చేసింది కూడా అతని స్టైల్ వల్లే. సిగరెట్ ని అలా స్టైల్ గా తీసుకోవడం వెలిగించడంలాంటివి చూసే కదా రజనికి బాలచందర్ గారు అవకాశం ఇచ్చింది. తన స్టైల్ విషయం లో రజని ఎప్పుడూ ది బెస్ట్ గా ఉంటారు. వెండితెర మీద పాత్ర తాలూఖా ప్రభావం వల్ల స్టైల్ గా కనిపించే రజని.. ఆఫ్ స్క్రీన్ కూడా తన సింప్లిసిటీలో కూడా స్టైల్ గా కనిపిస్తారు. రజని ప్రస్తుతం జైలర్ తో పాటుగా ఐశ్వర్య డైరెక్ట్ చేస్తున్న లాల్ సలాం సినిమా లో నటిస్తున్నారు. ఈమధ్యనే లాల్ సలాం సినిమా షూటింగ్ పూర్తి చేశారు. ప్రస్తుతం వెకేషన్ మూడ్ లో ఉన్న రజనికాంత్ మాల్దీవ్స్ కి వెళ్లారు. చెన్నై నుంచి మాల్దీవ్స్ వెళ్లిన రజనికాంత్ శ్రీలంక ఎయిర్ లైన్స్ లో ప్రయాణించారు. చెన్నై నుంచి మాల్దీవ్స్ క్యాపిటల్ మాలె వరకు వెళ్లారు రజనికాంత్. చెన్నై ఎయిర్ పోర్ట్ లో రజని బ్యాగ్ పట్టుకుని కళ్లజోడు పెట్టుకుని స్టైలిష్ గా కనిపించారు. శ్రీలంక ఫ్లైట్ లో రజనికాంత్ ప్రయాణించడం పై శ్రీలంక ఎయిర్ లైన్స్ తమ సోషల్ మీడియా వేదికగా సంతోషాన్ని వ్యక్తపరచింది. ఇక సినిమాల విషయానికి వస్తే రజనికాంత్ జైలర్ ఆగష్టు 10న రిలీజ్ అవుతుంది. ఈ సినిమాను నెల్సన్ దిలీప్ కుమార్ డైరెక్ట్ చేశారు. రజని లుక్స్ తో పాటుగా అనిరుధ్ రవిచంద్రన్ మ్యూజిక్ జైలర్ కి ప్రధాన ఆకర్షణ కానున్నాయి. రజని తమిళ హీరోనే అయినా తెలుగు లో కూడా ఆయన స్టార్ క్రేజ్ సంపాదించారు. ఒకానొక దశ లో రజని సినిమా వస్తుంది అంటే ఇక్కడ స్టార్స్ భయపడే రేంజ్ ఉండేది. అయితే క్రమ క్రమంగా రజని మార్కెట్ తెలుగు లో తగ్గుతూ వచ్చింది. వరుస సినిమాలు ఫ్లాప్ అవడంతో తెలుగు డిస్ట్రిబ్యూటర్స్ కూడా రజని సినిమా మీద ఆసక్తి కోల్పోతున్నారు. జైలర్ సినిమా కు ఇంకా తెలుగు బిజినెస్ జరగలేదని టాక్. నిర్మాతలు ఎక్కువ అడుగుతుండగా తెలుగు డిస్ట్రిబ్యూటర్స్ మాత్రం అంత పెట్టే ఆలోచన లో లేదని తెలుస్తుంది. రజని మార్కెట్ తెలుగు లో ఇంత దారుణంగా పడిపోతుందని ఎవరు ఊహించలేదు.

# బాలీవుడ్ భారీ స్పై యూనివర్స్ లో మరో స్టార్ హీరోయిన్.?





ఇప్పుడు మన ఇండియన్ సినిమా నుంచి కూడా ఒకో ఇండస్ట్రీ నుంచి ఇంట్రెస్టింగ్ స్పై యూనివర్స్ లు అయితే స్టార్ట్ అవుతున్నాయి. అయితే గతంలో అక్కడక్కడా కొన్ని చిత్రాలు ఇంకో సినిమాలో చిన్న లింక్స్ తో చూపించేవారు కానీ ఇప్పుడు అయితే ఈ సినిమాటిక్ యూనివర్స్ స్పాన్ పెద్దది కావడంతో అన్ని సినిమాలు ఇండస్ట్రీ ప్రేక్షకులు కూడా బాగా ఎగ్జైట్ అవుతున్నారు. అలా మన తెలుగులో ప్రశాంత్ సినిమాటిక్ యూనివర్స్, కన్నడ నుంచి ప్రశాంత్ నీల్ యూనివర్స్, తమిళ్ నుంచి లోకేష్ కనగరాజ్ యూనివర్స్ అలాగే బాలీవుడ్ నుంచి అయితే ప్రముఖ నిర్మాత యష్ రాజ్ ఫిల్మ్స్ వారి స్పై యూనివర్స్ ని కూడా అనౌన్స్ చేశారు. అయితే ఈ భారీ చిత్రాల్లో సల్మాన్, హృతిక్, షారుఖ్ ఖాన్ లాంటి స్టార్ హీరోస్ మాత్రమే కాకుండా.. దీపికా పదుకోన్ అలాగే కత్రినా కైఫ్ లాంటి స్టార్ హీరోయిన్స్ తో కూడా సినిమాలు ఉంటాయని టాక్ వచ్చింది. ఇక ఇప్పుడు వీరితో పాటుగా మరో స్టార్ బ్యూటీ ఈ స్పై యూనివర్స్ లో భాగం కావచ్చనే టాక్ వినిపిస్తుంది. మరి ఆమె ఎవరో కాదు ఆలియా భట్ అట. ఇప్పుడు ఈమె కూడా ఈ సెన్సేషనల్ స్పై యూనివర్స్ లో కనిపించనుంది అని ప్రస్తుతం ఆ డెవలప్స్ జరుగుతున్నాయని టాక్.

# థమన్ వోకల్స్ తో అదిరిన "బ్రో" సెకండ్ సింగిల్.!




పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ అలాగే యంగ్ హీరో మెగా సుప్రీం సాయి ధరమ్ తేజ్ హీరోగా నటించిన లేటెస్ట్ ఇంట్రెస్టింగ్ మల్టీ స్టారర్ చిత్రమే "బ్రో". మరి దర్శకుడు సముద్రఖని తెరకెక్కిస్తున్న ఈ చిత్రం అయితే మంచి బజ్ అండ్ అంచనాలు సెట్ చేసుకోగా ఇపుడు మేకర్స్ అయితే లేటెస్ట్ గా సినిమా నుంచి రెండో సాంగ్ "జాణవులే" ని రిలీజ్ చేశారు. అయితే మొదటి సాంగ్ కి కాస్త మిక్స్ రెస్పాన్స్ వచ్చింది కానీ ఈ నెక్స్ట్ సాంగ్ అయితే హిట్ అవుతుంది అని చెప్పారు. మరి దీనికి చెప్పనట్టుగా థమన్ అయితే మంచి క్యాచీ ట్యూన్ తో వచ్చాడు అని చెప్పాలి.. పైగా చాలా రోజులు తర్వాత తన వోకల్స్ లో సాంగ్ పాడడం కూడా బాగుంది. ఈ సాంగ్ కి పర్ఫెక్ట్ గా ఉందని కూడా చెప్పొచ్చు. ఇక సాంగ్ లో అయితే సాయి తేజ్ మరియు కేతిక శర్మల కాస్ట్యూమ్స్ కానీ సాంగ్ కి తగ్గట్టుగా చూపించిన లొకేషన్స్ బాగున్నాయి. మొత్తానికి బ్రో నుంచి ఒక మంచి సాంగ్ ఇపుడు వచ్చింది.

# 'వ్యూహం'లో జనసేనాని దించేసాడుగా!



వర్మ అంటే పవన్ అభిమానుల కు పడదు. పవన్ అభిమానులంటే వర్మకి పడదు. సోషల్ మీడియా లో ఒకర్ని ఒకరు దూషించుకోవడం పరిపాటే. మధ్యలో వర్మకి మద్దతుగా నిలిచే కొన్ని పాత్రలు సోషల్ మీడియా లో వీడియోల రూపంలో అలా వచ్చి వెళ్లిపోతుంటాయి. అప్పుడప్పుడు వర్మ తీరు పై మెగా బ్రదర్ నాగబాబు కూడా తనదైన శైలి లో విరుచుకుపుడుతుంటారు. అయినా సరే వర్మ ...పవన్ వెంటాడుతూనే ఉంటారు అన్నది వాస్తవం. కొన్ని రోజులుగా వర్మ 'వ్యూహం' సినిమా లో పాత్రల్ని పరిచయం చేస్తోన్న సంగతి తెలిసిందే. జగన్ పాత్ర ను దక్షిణాది నటుడు అజ్మల్ అమీర్ పోషిస్తుండగా.. వైఎస్ భారతి పాత్ర లో మానస రాధాకృష్ణన్ అనే యువతి పోషిస్తుంది. ఇది బయోపిక్ కాదని.. బయోపిక్ ను మించిన రియల్ పిక్ అని ఇప్పటికే ప్రకటించారు. ఆ దిశగా వేగంగా అడుగులు పడుతున్నాయి. అయితే ఈ కథలో ఏపీ కీలక రాజకీయ నాకులంతా కూడా భాగమే అని తెలుస్తోంది. ఇప్పటికే సినిమా లో చంద్రబాబు నాయుడు పాత్ర ఉంటుందని తేలిపోయింది. ఆయన ఆహార్యంతో కూడిన కొన్ని పోస్టర్లు నెట్టింట వైరల్ అయ్యాయి. తాజాగా వర్మ పవన్ కళ్యాన్ పాత్రని వ్యూహం లో డిజైన్ చేసినట్లు కనిపిస్తోంది. తాజాగా పవన్ కొత్త లుక్ని నెట్టింట వదిలారు వర్మ. ఇందులో పవన్ పాత్ర ధారి తెలుపు దుస్తులు ధరించి.... మెడలో పార్టీ కండువా వేసుకుని...నేల పై పడుకుని పైన ఏవో లెక్కపెడుతున్నట్లు వేలు చూపిస్తున్నట్లు కనిపిస్తుంది. అచ్చంగా పవన్ ఆహార్యంలో ఆ పాత్రని దించేసారు వర్మ. వాస్తవానికి 'వ్యూహం'లో పపన్ పాత్ర ఉండదని చాలా మంది భావించారు. కేవలం చంద్రబాబు.. జగన్ రాజకీయ ఎత్తుగడల కు సంబంధించిన అంశాల్ని హైలైట్ చేస్తున్నారని ప్రచారం సాగింది. కానీ తాజాగా పవన్ లుక్ తో ఆయన పాత్ర సినిమా లో కీలకం అని క్లారిటీ వచ్చేసింది. ఈ పోస్టర్ పై పవన్ అభిమానులు భగ్గుమంటున్నారు. వర్మ పై తమదైన శైలిలో విమర్శలు గుప్పిస్తున్నారు. వీటిని వర్మ అంతే లైట్ తీసుకున్నారు.




Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #50-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16. and SREE SESHASAI ENTERPRISES "D.NO : 3-88, "C/O CHANDRA THEATER," GOSALA VILLAGE, "MAIN ROAD, PENAMALURU MANDAL, KRISHNA DT, ANDHRAPRADESH, India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com
PIN: 521151."MOBILE :9912333140 Email : sreeseshasaivja@gmail.com.